1

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 24 డిసెంబర్ 2023 | www.navatelangana.com

ప్రజల బలహీనతే సైబర్ నేరగాళ్ల బలం: ఎస్పీ రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

'ప్రజల బలహీనతే సైబర్ నేరగాళ్ల బలం. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి' అని జిల్లా ఎస్పీ రూపేష్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, పోక్సో, ఎన్డీపీఎస్ యాక్ట్, సీసీటీఎన్ఎస్‌పై శనివారం వన్ డే వర్క్ షాప్/ కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాల నుండి బ యటపడాలంటే అవగాహన ముఖ్యమన్నారు. అత్యాశకు పోయి అనవసరంగా సైబర్ నేరాల బారిన పడవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాళ్లబారిన పడితే 48 గంటలలోపు 1930కు కాల్ చేయాలని, ఎన్సీఆర్పీ పోర్టల్‌తో కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఏవిధంగా జరుగుతున్నాయో క్షుణ్ణంగా వివరించారు. జిల్లా జడ్జ్ ప్రభాకర్‌రావ్ మాట్లాడుతూ సైబర్ నేరాల గురించి ప్రజలలో అవగాహన అవసరమన్నారు. అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ రాధాకృష్ణ చవాన్ మాట్లాడుతూ సైబర్ నెరగాళ్లు టెక్నాలజీని వినియోగించుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. అదనపు ఎస్పీ డా.పి.అశోక్ మాట్లాడుతూ పోక్సో కేసుల గురించి వివరించారు. డా.ఎ.రంగదాం గెస్ట్ లెక్చరర్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు రఘు, డీఎస్పీలు వెంకట్ రెడ్డి, బాలాజీ, రఘు, ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గా మాత ఆలయంలో దొంగల బీభత్సం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో శుక్రవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయ ప్రధాన ద్వారం తాళం ధ్వంసం చేసి ఒక హుండీ ఎత్తుకపోగా మరొక హుండీ ఆలయ పరిసరాల్లో వదిలి పారిపోయారు. శనివారం ఉదయం గమనించిన స్థానికులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. దుర్గా మాత ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీధర్, కమిటీ సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, యాట యాదగిరి, పుర్మ వెంకట్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపారు. ఎత్తుకెళ్లిన హుండీ మండల కేంద్రంలోని పాత ఇనుప సామాను కొనుగోలు చేసే దుకాణం వద్ద వదిలి వెళ్ళినట్లు సీసీకెమెరాల ఆధారంగా గుర్తించారు. హుండీలో సుమారు రూ.9 వేల 500 ఉన్నట్లు మేడిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్ తెలిపారు.

ఆదర్శ రైతులకు సన్మానం



నవతెలంగాణ - గుమ్మడిదల

రైతు దినోత్సవం పురస్కరించుకొని గుమ్మడిదల మండల కేంద్రంలో రైతు సంఘం అధ్యక్షుడు పోర్చుగారి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 20 మంది ఆదర్శ రైతులను శాలువా పూలమాలతో సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో గుమ్మడిదల మండల రైతన్నకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత శాఖల అధికారులు పశుసంవర్ధక శాఖ డాక్టర్ అరుణ హార్టికల్చర్ శైలజ వ్యవసాయ శాఖ డి శ్రీనివాసరావు, మండల ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా సన్మానించారు జడ్పిటిసి కుమార్ గౌడ్ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ పడమటి లక్ష్మారెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల మాజీ అధ్యక్షులు మంద బలరాంరెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, చంద్రారెడ్డి, ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఈఓ అస్మిత రాయపరెడ్డి, దేవేందర్‌రెడ్డిని సన్మానించారు.

మట్టి టిప్పర్లతో పంట నష్టం



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

అడ్డూ అదుపులేకుండా నడుస్తున్న మట్టి టిప్పర్ల కారణంగా వచ్చే దుమ్మూ దూళితో వేసిన వరి తుకం పాడైపోతోందని, మట్టి రోడ్డు నుంచి దుమ్ము లేవకుండా నీటిని పెట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలంటూ మనోహరాబాద్ మండలం కొండాపూర్ రైతులు కోరుతున్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వం టీఎస్ఐఐసి ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలను కేటాయించారు. పరిశ్రమల ఏర్పాటుకు మట్టి అవసరం కావడంతో కొందరు మట్టిని టిప్పర్లలో తరలిస్తున్నారు. ఫారెస్టు గుండా రోడ్డును ఏర్పాటు చేసుకుని మట్టిని తరలిస్తున్నారు. మట్టి రోడ్డు కావడంతో టిప్పర్లు తిరగడంతో దుమ్మూ దూళి వెదజల్లుతోంది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న పొలాలలోని పంటలు పూర్తిగా పాడౌతున్నాయి. శనివారం పెద్ద ఎత్తున టిప్పర్లలో మట్టిని తరలిస్తుండడంతో పక్కనే ఉన్న పొలాలలోని పంటలు పూర్తిగా పాడయ్యాయి. దుమ్ము లేవకుండా రోడ్డుపై నీటిని పట్టించాలని రైతులు కోరినా దురుసుగా ప్రవర్తించారలని పేర్కొన్నారు. ఫారెస్టు అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



- ఈనెల 28న పథకానికి శ్రీకారం
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 11.20 గ్యాస్ కనెక్షన్లు
- మహిళల్లో సబ్సిడీ గ్యాస్ పట్ల ఆసక్తి
- క్రమంగా ఆరు గ్యారంటీల అమలు

పార్లమెంట్ ఎన్నికల వరకు అన్ని పథకాలు షురూ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అధికారంలోకి వస్తే రూ.500 సిలిండర్ అని చెప్పిన కాంగ్రెస్ మాట నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతోంది. ఆరు గ్యారంటీల్లో రెండు పథకాలకు అమలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవం సందర్భంగా మరో రెండు పథకాలకు కూడా శ్రీకారం చుట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సన్నద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. ఆ సందర్భంగా ప్రజలకిచ్చిన హామీల్లో సబ్సిడీ గ్యాస్ పంపిణీ, పెంచిన పింఛన్ రూ.4 వేలు అందిం చే పథకాలను ప్రారంభిస్తారని చెబుతున్నారు. ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలిచేందుకు దోహదపడే పథకాలను ముందుగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా మహిళల్ని ఆకర్షించేందుకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంచడం అమలు చేస్తున్నారు. తాజాగా మరో రెండు పథకాలైన పించన్ల పెంపు, రూ.500 లకే సిలిండర్ అందించే పథకాలను అమలు చేయనున్నారు.

ఆరు గ్యారంటీల పేరిట అధికారంలోకి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పోతుంది. డిసెంబర్ 28న రెండు పథకాల్ని ప్రారంభించాలని చూస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆ రెండు పథకాల అమలు గురించి సమీక్షించారు. 131 సంవత్సరాల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజల్లోకి మరింత విస్తృత ప్రచారం తీసుకెళ్లడంతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. డిసెంబర్ 28 ప్రత్యేక రోజుగా గుర్తించి ఆ సందర్భంగా రెండు పథకాల్ని మొదలు పెట్టాలని చూస్తుంది. రూ.500 లకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌తో పాటు ప్రతి నెలా ఆసరా పింఛన్లను రూ.4 వేలకు పెంచి అమలు చేయనున్నారు.

ఉమ్మడి జిల్లాలో 11.20 లక్షల మంది వినియోగదారులు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది గ్యాస్ వినియోగదారులున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 566959 మంది గ్యాస్ వినియోగదారులున్నారు. మెదక్ జిల్లాలో 233412 మంది గ్యాస్ వినియోగదారులున్నారు. సిద్దిపేట జిల్లాలో 320500 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. మూడు జిల్లాల్లో కలిసి 11.20 లక్షల మంది గ్యాస్ వినియోగదారులున్నారు. వీరిలో గృహా అవసరాలకు సంబంధించిన 14 కిలోల సిలిండర్‌ను ప్రభుత్వం రూ.500 లకు మాత్రమే పంపిణీ చేయనుంది. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. మోడీ పాలనలో గ్యాస్ బండ ధరలు అనేక సార్లు పెరగడంతో వినియోగదారులపై భారాలు పడ్డాయి. 14 కిలోల సిలిండర్ ధర రూ.955 వరకు ఉంది. ప్రభుత్వం మాత్రం రూ.500 లకే అందజేయనున్నది. దీంతో ప్రతి గ్యాస్ వినియోగదారులకు నెలకు రూ.455 వరకు ఆదా కానుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై భారీ ఎత్తున సబ్సిడీ భరించేందుకు సిద్ధపడింది. మొత్తం గ్యాస్ వినియోగదారులకు వర్తింప చేస్తే ఉమ్మడి మెదక్ జిల్లాలోనే రూ.50 కోట్ల మేరకు నెల నెల మహిళలకు సబ్సిడీ రూపంలో ఆదా కానుంది. ఆ మేరకు ప్రభుత్వంపై భారం పడనుంది. సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందేందుకు గ్యాస్ కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పారు. అదే జరిగితే పేద, మధ్య తరగతి ప్రజలకు పెద్ద ఉపసమనం కానుంది. సంపన్నులకు కూడా రూ.500 లకే సిలిండర్ అందజేస్తారా..? లేక ఏమైనా షరతులు విధిస్తారా..? అనేది ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేశాకనే స్పష్టత రానుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 లకే సిలిండర్ అమలు చేస్తున్నందున కేంద్రంలోని బీజేపీ సైతం గ్యాస్ ధరల్ని కొద్దిమేరకు తగ్గింది. కమర్షియల్, గృహా అవసరాల సిలిండర్లపై కొద్దిపాటిగా ధర తగ్గించింది. పార్లమెంట్ ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకునే కాంగ్రెస్ రూ.500 లకే సిలిండర్ అందజేసే పథకాన్ని ప్రారంభించనుండగా బీజేపీ సైతం గ్యాస్ ధరలు పెంచామనే వ్యతిరేకతను తగ్గించుకునే ప్రయత్నాలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం అందజేసిన ఉజ్వల పథకం గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన కనెక్షన్లు కూడా ఉన్నాయి. వీటన్నింటికీ ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉండడంతో జనం మీసేవల వద్ద బారులు తీరుతున్నారు. ముందుగా ఉజ్వల కనెక్షన్ల ఈకేవైసీ చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన కనెక్షన్లకు కూడా ఈకేవైసీ చేయాలంటున్నారు. మహిళాకర్షక పథకాలైన ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే సిలిండర్, నెలకూ రూ.2500 సాయం, ఆసరా పింఛన్ల పెంపు, ాందిరమ్మ గృహాలు వంటి పథకాల్ని చాలెంజ్‌గా తీసుకుని అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఆర్థిక భారాలైనప్పటికీ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి చూస్తున్నారు. ప్రభుత్వం కూడా వేగంగా పథకాల్ని అమలు చేస్తుండడంతో ప్రజల్లో సానుకూల స్వభావం వ్యక్తమవుతోంది.

ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాక అమలు

ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయగానే జిల్లాలో రూ.500లకే సిలిండర్ అందించే పథకం అమలు చేస్తాం. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. గ్యాస్ సిలిండర్ రూ.500 అందజేసే పథకాన్ని ప్రభుత్వం ఈ నెల 28న ప్రారంభించే అవకాశముందంటున్నారు. జనవరి నుంచి సబ్సిడీ సిలిండర్ల పంపిణీ జరుగనుంవది. ఈకేవైసీలు, దరఖాస్తుల ప్రక్రియ గురించి స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉంది. జిల్లాలో 750398 మంది మహిళలున్నారు. వీరిలో 566858 మంది గ్యాస్ కనెక్షన్లు కల్గి ఉన్నారు. గ్యాస్ సబ్సిడీ ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరనుంది.

- వనజాత, డీఎస్ఓ, సంగారెడ్డి



మెతుకుసీమలో మహిమాన్విత కోవెల

- తీవ్ర కరువులో మెతుకు పంచిన ఆలయం
- అపురూప దృశ్యాలు.. మెట్టుమెట్టుకో అర్థం
- వందేళ్ల చరిత్రకు సాక్ష్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మెదక్ చర్చి
- శతాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు

నవతెలంగాణ - మెదక్

అద్భుత కట్టడం.. అపురూప దృశ్యాలు.. ఆధ్యాత్మికతను సంతరించుకున్న మహిమాన్విత కోవెల వందేళ్ల చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తోంది. మెతుకుసీమలో తీవ్ర కరువుతో గుక్కెడు మెతుకుల కోసం అల్లాడిన అన్నార్తుల ఆకలి తీర్చిన సుందరమైన దేవాలయం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. ఈ నెల 25న జరగనున్న క్రిస్మస్ వేడుకలకు ఆలయం ముస్తాబైంది. ఈ క్రమంలో 2024లో ఆలయ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు మతగురువులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చర్చిగా పేరొందిన మెదక్ సీఎస్ఐ చర్చి ప్రత్యేకతలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం...

మెతుకు పంచిన మెదక్ చర్చి

అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో భయంకరమైన కరువుతో ఉపాధి, ఆహారం లేక ప్రజలు ఆకలితో అలమటిస్తూ బిక్కుక్కుమని బతుకుపోరులో చితికిపోతున్న పరిస్థితుల్లో ఇంగ్లాండ్‌కు చెందిన రెవరెండ్ చార్లెస్ వాకర్ ఫాస్నెట్ మెదక్ ప్రాంతంలో చర్చి నిర్మాణానికి పనికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టి ఉపాధి కల్పించారు. ఆ సమయంలో మెదక్ ప్రాంతానికి మెతుకు అనే పేరు వచ్చింది. 1914లో ప్రారంభమైన చర్చి నిర్మాణం 1924లో పూర్తయ్యింది. 175 అడుగుల ఎత్తు, 200 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పుతో నిర్మించిన చర్చి నిర్మాణ వ్య పనులు పదేళ్ల పాటు కొనసాగాయి. ఈ చర్చి నిర్మాణానికి అప్పట్లో రూ.14 లక్షల ఖర్చయ్యింది. డంగు సున్నం మిశ్రమం, తెల్లటి రాళ్లతో నిర్మించారు. భూకంపాలను సైతం తట్టుకునేలా దేశ విదేశీ కళా నైపుణ్యాలతో రాళ్ల మధ్య రాళ్ల పేర్చి కట్టడాన్ని పూర్తి చేశారు. చర్చిలోపలి భాగంలో పరిచిన పంచరంగు బండలను ఇటలీ నుంచి తెప్పించారు. అన్ని కాలాల్లోనూ చల్లగా ఉండడం వీటి ప్రత్యేకత. 2024 సంవత్సరంతో ఆలయం నిర్మించి 100 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 వ తేదీ రాత్రి 10.30 గంటల నుంచి అర్ధరాత్రి 1:30 గంటల వరకు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. మరుసటి రోజున కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

మెదక్ చర్చి ప్రాముఖ్యతలు

చర్చి ప్రధాన ద్వారం నుంచి లోపలికి ప్రవేశించే క్రమంలో కనిపించే మెట్లు, దిమ్మెలు, స్తంభాలకు ఒక్కో అర్థం ఉంది. సికింద్రాబాద్‌లోని దీర్ఘ్ కంపెనీ మెదర్స్‌ను ప్రధాన ద్వార నిర్మాణం కోసం ఫాస్నెట్ సంప్రదించారు. హిందువులు అయిన కంపెనీ నిర్మాహకులు చర్చి ప్రత్యేకతను తెలుసుకొని టిల్లర్ వాహనంలో మెదక్ చేరుకొని తమకు సేవ చేసే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ప్రధాన ద్వారం నిర్మాణానికి రూ. 6,700 చేయూతనిచ్చి నిర్మిచారు. చర్చిని మూడు బ్లాగాలుగా నిర్మించారు. ఆరు వేల మంది భక్తులు ఒకేసారి కూర్చొని ప్రార్థనలు చేసేందుకు వీలుగా విశాలమైన హాల్ నిర్మించారు. రెండోది పరిశుద్ధ స్థలం, మూడోది అతి పరిశుద్ధ స్థలం. పరిశుద్ధ స్థలంలో పాస్టర్లు, బిషప్‌లు ఉంటారు. ఈ స్థలం వద్ద ఏడు మెట్లు ఉన్నాయి. వివాహ సమయంలో వధూవరులు 7 మెట్ల ఎక్కాల్సి ఉంటుంది. ప్రధాన ద్వారానికి ఇరు పక్కల రెండేసి చొప్పున ద్వారాలు ఉంటాయి. తూర్పు నుంచి పురుషులు, పడమర నుంచి స్త్రీలు చర్చి లోపలకు వెళ్లేందుకు రెండు ద్వారాలు ఉన్నాయి.

అద్దాల కిటికీల్లో అపురూప దృశ్యాలు

చర్చి లోపల భాగంలో ఉన్న మూడు గాజు కిటికీలు ఇంగ్లాండ్‌కు చెందిన ఫ్రాంక్ ఓ సాలిజ్బరీ రూపొందించారు. చర్చి లోపల ఉత్తరం, తూర్పు, పడమర వైపు ఒక్కోటి చొప్పున నిర్మించారు. ఈ కిటికీల పై సూర్యకిరణాలు పడితేనే అపూరూప దృశ్యాలు కనపడతాయి. తెల్లవారుజామున 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అద్భుత దృశ్యాలు కనిపిస్తాయి. ఉత్తరం వైపు సూర్య కిరణాలు పడే అవకాశం లేకున్నా తూర్పు, పడమర వైపు నుంచి వచ్చే కాంతి కింద వేసిన బండల పై వక్రీభవనం చెంది ఉత్తరం వైపునకు ప్రసరించడంతో దృశ్యాలు కనిపిస్తాయి. ఒక్కో కిటికీలోని దృశ్యానికి ఒక్కో చరిత ఉంది.

భక్తులకు అన్ని వసతులు


క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చిని విద్యుత్ దీపాల అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దాం. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. వసతి, తాగు నీటి, మరుగుదొడ్ల సదుపాయాలను కల్పించాం.

- సంపత్, ట్రెజరర్, సీఎస్ఐ చర్చి మెదక్

మెతుకును పంచిన మెదక్ చర్చి

తీవ్ర కరువు సమయంలో కులమతాలకతీలతంగా అందరికీ మెతుకు పంచిన ఘనత చర్చిది. గాతిక్ వాస్తు ప్రకారం చర్చి నిర్మాణం చేశారు. లోపల, బయట ఎటు చూసినా సిలువ ఆకారంలో ఉండడం దీని ప్రత్యేకత. మెదక్‌లో చర్చి నిర్మాణానికి పదేళ్ల పట్టింది. 2024లో శతాబ్ది ఉత్సవాలు జరుపుకోనున్నాము. ఈ ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి.

- సాంసన్ సందీప్, సెక్రెటరీ, సీఎస్ఐ చర్చి, మెదక్





క్రైస్తవులకు బట్టల పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్


నాయకుడిలా కాదు.. సేవకుడిగా పనిచేస్తా



ప్రజల ప్రతి సమస్య పరిష్కరించేందుకు నాయకుడిలా కాకుండా ఒక సేవకుడిగా పని చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మి గార్డెన్ లో క్రిస్టమస్ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద క్రైస్తవులకు బట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పేద క్రైస్తవులకు బట్టలను పంపిణీ చేశారు. హుస్నాబాద్ లో మోడల్ స్కూల్లో సమస్యను పరిష్కరిస్తామని, ప్రియాంక గాంధీ మెడికల్ కళశాల ఏర్పాటు, ఆర్టిఏ కార్యాలయంలో యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ అందిస్తామన్నారు. గౌరవెల్లి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ సమస్య తప్పకుండా పరిష్కారిస్తామన్నారు. క్రైస్తవుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ , మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఆర్డీఓ బెన్ షాలం, హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానస, అక్కన్నపేట ఎంపీపీ మాలోతు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఇలాపూర్ భూఆక్రమణల అంతు తెలుస్తం

ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ- అమీన్‌పూర్

ఐలాపూర్ భూఆక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని, ఆక్రమణలకు పాల్పడింది ఎంతటి వారినైనా సరే ఉపేక్షించేది లేదని సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి అన్నారు. ఐలాపూర్‌లోని వివాదాస్పద భూముల్లో కొనసాగుతున్న ఆక్రమణలపై శనివారం సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి స్థానిక తహసీల్దార్ గౌరీవత్సలతో కలిసి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. దీంతో అక్కడున్న భూఆక్రమణదారులు అధికారులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిందేనని, నిబంధనలకు విరుద్ధంగా ఏ ఒక్కరు ప్రయత్నించిన క్రిమినల్ కేసులు పెట్టాలని ఆర్డీఓ స్థానిక అధికారులకు ఆదేశించారు. వివాదాస్పద భూములు కొనేముందు పూర్తి వివరాలు తెలుసుకొని అవసరమనుకుంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. డిప్యూటీ సర్వేయర్ బాలరాజ్, ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శులు సచిన్, బిందు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి సాగుతో ఎక్కువ దిగుబడులు



నవతెలంగాణ జోగిపేట

పత్తి పంటను అధిక సాంద్రత పద్దతిలో సాగు చేస్తే దిగుబడి ఎక్కువ పొందవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు రవికుమార్, శోభారాణి, శ్రీకాంత్ అన్నారు. శనివారం అందోల్ మండల పరిధిలోని సంగుపేట ఏరువాక కేంద్రంలో జహీరాబాద్, రాయికోడ్, సంగారెడ్డి, జోగిపేట డివిజన్‌లకు చెందిన ఏఈవోలకు పత్తి పంటను అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటల సాగులో ఏమైనా సందేహాలుంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించాలన్నారు. పత్తి సాగులో విత్తనోత్పత్తి చేసేటప్పుడు అధిక సాంద్రతతో విత్తుకోవడం వల్ల పంట త్వరగా చేతికొస్తుందని, రైతులు రెండవ పంట సాగుచేసుకోవడానికి అవకాశం లభిస్తుందన్నారు. మొక్కల సంఖ్య ఎక్కువగా ఉండడం ద్వారా కలుపు సమస్య కూడా చాలా వరకు తగ్గుతుందన్నారు. ఈ పద్ధతి యాంత్రికరణకు అనువుగా ఉండటంతో పాటు గులాబీ ఇతర తెగుళ్ల తాకిడి నుండి తప్పించుకోవచ్చన్నారు. ఈ విధానంతో రైతులకు అధిక లాభాలు వస్తాయని, పెట్టుబడి భారం కూడా తగ్గుతుందన్నారు. ఏరువాక శాస్త్రవేత్త సరిత, పి. నర్సింహారెడ్డి, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల ముఖాముఖి సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రీజినల్ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో శనివారం మాజీ సైనికుల ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వెల్లింగ్టన్‌లోని మద్రాస్ రెజిమెంటల్ సెంటర్ అధికారులు మాజీ సైనికుల సమస్యలపై చర్చించారు. మద్రాస్ రెజిమెంటల్‌లో పని చేసి రిటైర్ అయి సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో నివసిస్తున్న మాజీ సైనికుల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి కార్యక్రమం నిర్వహించారు. మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో కేవల్ రెడ్డి, సబేదార్ ఆర్ఆర్ చంద్ర, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ-కొడిపల్లి

ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ముఠ్రాజ్ పల్లి, వెంకటాపూర్, రాజిపేట గ్రామాల ఆటో కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. వెంకట్రావుపేట గ్రామ చౌరస్తాలో సీఐటీయూ కార్మిక జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని అన్నారు .ఇంటర్, డిగ్రీ లు చదివి ఎలాంటి ఉద్యోగాలు లేక అప్పులు, లోన్లు తీసుకుని ఆటోలు తీసుకుని జీవనోపాధి కొనసాగిస్తున్నారని అన్నారు. ఉచిత బస్సు వచ్చాక ఎవరు ఆటోలు ఎక్కడం లేదని దాంతో ఆటో కార్మికుల బతుకులు దివాలా తీస్తుందని అన్నారు. మహిళలకు బస్సు ఉచితం తప్పు పట్టడం లేదని, ఆటో కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షుడు శివ, ఆటో కార్మికులు అశోక్, రాఘవేందర్, లక్ష్మణ గౌడ్, రవి గౌడ్, సత్యనారాయణ, యాదగిరి, సంగమేశ్వర, వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ -దుబ్బాక

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆటోలు నడవక తమ బతుకులు ఆగమైతున్నాయని ఆటో యూనియన్ దుబ్బాక మండలాధ్యక్షుడు మండల నర్సింలు, టాటా ఏసీ అధ్యక్షుడు ఎండీ నజీర్ ఆవేదన వ్యక్తం చేశారు. 15 రోజులుగా తమ ఆటో కార్మికులకు గిరాకీ లేదన్నారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో త్రీ, ఫోర్ వీలర్ ఆటో డ్రైవర్లు ప్రధాన వీధుల గుండా ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ ఉపాధ్యక్షుడు చందు,గంభీర్ పూర్ అధ్యక్షుడు ఎండీ షాదుల్,లచ్చపేట అధ్యక్షుడు బిల్ల రవికుమార్, ప్రవీణ్, దుంపలపల్లి కోనేటి సత్తయ్య, హన్మంతు చేర్వాపూర్ రాజేల్లు, సుమన్ రెడ్డి, నందు, ప్రవీణ్, భూంపల్లి మండలం కే.స్వామి, శ్రీనివాస్ గౌడ్, అతికం సతీష్ గౌడ్, మల్లేష్ గౌడ్, చెల్లాపూర్ అధ్యక్షుడు యాదవరెడ్డి, విష్ణు, బత్తిని మధు గౌడ్, మైసగోని భూషణం, గడ్డమీది కిష్టయ్య, పుల్లూరి రజినికాంత్, మహ్మద్ అసిమొద్దిన్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ కొండపాక

ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించడంతో ఆటోలు నడవడం కష్టంగా మారిందని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కుకునూరుపల్లి మండల ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు పేర్ల రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కుకునూరుపల్లిలో ఆయన మాట్లాడుతూ మహిళల కోసం తీసుకున్న నిర్ణయం మంచిదైనప్పటికీ ఆటోలు నడవక ఎంతోమంది కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఆటో ల వారి పరిస్థితిని అర్థం చేసుకొని డ్రైవర్ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు .ప్రతి నెల 10 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని కోరారు.







క్రీడలతో శారీరక ధృఢత్వం

విద్యార్థులకు బహుమతులు అందజేసిన అడిషనల్ కలెక్టర్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం కలుగుతుందని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఐదు రోజులుగా సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలో వికాస్ హైస్కూల్‌లో జరుగుతున్న క్రీడా ఉత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుమోహన్, ఉపాధ్యాయులు రవి తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - చిన్నకోదూరు

క్రీడలతో మానసిక ఆరోగ్యం, శారీరక ధృఢత్వం పెంపొందుతాయని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్‌పై నిర్వహించిన రాష్ట్రస్థాయి 8వ రోడ్ సైక్లింగ్ చాంపియన్ షిప్ పోటీలను సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, డీవైఎస్ఓ నాగేందర్‌లతో కలిసి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆటలతో పాటు విద్యలో కూడా ముందుంటే ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడతారని తెలిపారు. పోటీలలో అండర్ 14,16,18,23గా నిర్వహించగా, దాదాపు 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు. సైకిలింగ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సిద్దిపేట రైస్ మిల్లర్ సంఘం తరపున జిల్లా అడిషనల్ కలెక్టర్ నూతన సైకిల్ అందజేశారు. సిద్దిపేట రైస్ మిల్లు సంఘం అధ్యక్షుడు బాలకిషన్, ప్రతినిధులు బుచ్చన్న తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సైక్లింగ్ జిల్లా అధ్యక్షుడు బండారు పల్లి శ్రీనివాస్, ఇంటర్ నేషనల్ కోచ్ మ్యాక్స్ వెల్, కార్యదర్శి వెంకట నర్సయ్య, రాష్ట్ర సైక్లింగ్ కార్యదర్శి విజయ కాంతారావు, సిద్దిపేట కోచ్ లు సుజాత, రవీందర్ రెడ్డి, నాయకులు కాస రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్కూటీపై వెళ్తున్న వ్యక్తిని ఐచర్ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి జిల్లా కెవివిబి పురానికి చెందిన చెందిన సాయితేజ(27) కొంతకాలం క్రితం హైదరాబాద్‌కు వచ్చి చింతల్‌లో నివాసముంటున్నాడు. కాగా శుక్రవారం సాయంత్రం మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక ప్రాంతంలో గల ఎంఎస్ఎన్ యూనిట్ 2 పరిశ్రమకు సర్వీసింగ్ పనిమీద వెళ్లాడు. పని ముగించుకొని తిరిగి సాయంత్రం ఏడున్నర గంటల సమయంలో చింతల్‌కు స్కూటీ పై బయల్దేరాడు. ఈ క్రమంలో మండలంలోని ఇస్నాపూర్‌లో గల కాకతీయ ఆసుపత్రి ఎదుట వెనకాల నుంచి వచ్చిన ఐచర్ వాహనం సాయితేజ స్కూటీని ఢీకొట్టింది. దాంతో అతడి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి బావ శ్రీనివాసచారి ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతిభ విద్యానికేతన్‌లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న విద్యార్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అంతకుముందు స్థానిక కోదండ రామాలయంలో ఆలయ కమిటీ చైర్మెన్ బురెడ్డిగారి బోజిరెడ్డి ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ప్రతిభ విద్యానికేతన్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ.. పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలన్నారు. ఈ వేడుకల్లో ప్రతిభ విద్యా నికేతన్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన మునిపల్లి తహసీల్దార్



నవతెలంగాణ-మునిపల్లి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర్ రాజా నర్సింహాను సంగారెడ్డిలోని ఆయన నివాసంలో మునిపల్లి తహసీ ల్దార్ కుమారి తెన్‌మొలి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని పలు సమస్యల గురించి చర్చించగా.. వాటి పరిష్కారాని మంత్రి పలు సూచనలు చేసారు.

ప్రజలను చైతన్యం చేయడానికే 'వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర'



నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ.. వారిని చైతన్యం చేయడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశమని కేంద్ర అదనపు కార్యదర్శి, వికసిత్ భారత్ సంకల్ప్ తెలంగాణ నోడల్ అధికారి శాంతా మణి అన్నారు. మండలంలోని ఘనపూర్‌లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలందరిని భాగ్యస్వాములను చేయడం, కేంద్ర పథకాలను లబ్ధి పొందిన వారి ప్రేరణతో అర్హులైన ప్రజలకు అదేవిధంగా, పథకాల గురించి అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓపీడీ శ్రీనివాసరావు, డీఎల్పిఓ సతీష్ రెడ్డి, ఎంపీఓ హరిశంకర్ గౌడ్, సర్పంచ్ కావ్య కాశిరెడ్డి, ఎంపీటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే..



నవతెలంగాణ-సదాశివపేట

రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని.. రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి అన్నారు. సదాశివపేట మండల పరిధిలోని మద్దికుంట రైతు వేదికలో మంజీరా రైతు సమైక్య అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పనిచేస్తున్నదన్నారు. రైతుల తరఫున ఏమైనా సమస్యలుంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు తుల్జారెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే ఆ శాఖ అధికారులు జిల్లాలో భూసార పరీక్షలు నిర్వహించి.. ఏ పంటలు సాగు చేస్తే రైతులకు మంచి దిగుబడి వస్తుందో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే అవసరం లేదని.. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తే రైతులు అప్పులు ఇచ్చే స్థితికి వస్తారన్నారు. రైతులంతా ఐక్యమత్యంగా ఉంటే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్ చూపిన బాటలో రైతులంతా కలిసికట్టుగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి వీరారెడ్డి, రైతు పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాఘవేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డి నేటర్ బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్, సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల ఉపాధ్యక్షుడు దస్తూరి విట్టల్, మాజీ సొసైటీ చైర్మన్ ఆశి ండ్డి, రైతు నాయకులు, మాధవరెడ్డి, శివరాజ్, సంగమేశ్వర్, రవీందర్, సంగిశెట్టి, జైపాల్ పాల్గొన్నారు.

ఏకాదశి పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైభవంగా వేడుకలునిర్వహించారు. ఆలయంలోని వెంకటేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానికి వచ్చిన భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పెంటారెడ్డి, వెంకటయ్య, నాయకులు మోహన్ రెడ్డి, చక్రపాణి, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

అందోల్ ప్రెస్‌క్లబ్ రిజిస్ట్రేషన్ పత్రాలకు పూజలు



నవతెలంగాణ-జోగిపేట

ముక్కోటి ఏకాదశిను పురస్కరించుకొని అందోల్ రంగనాథ స్వామి దేవాలయంలో.. అందోల్ ప్రెస్‌క్లబ్ పేరిట రిజిస్టర్ అయిన పత్రాలను ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆకుల రాంబాబు ఆధ్వర్యంలో స్వామివారి పాదాల ముందు ఉంచి వేద పండితులు శ్యామ్ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ క్లబ్ పేరుపైన రిజిస్టర్ చేయించడం జరిగిందన్నారు. అందోల్ ప్రెస్ క్లబ్ పేరుపై తమకే పూర్తి హక్కులు వచ్చాయన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పి. సంతోష్, క్లబ్ ప్రధాన కార్యదర్శి కట్టెల సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు రాజు, సత్యం, కోశాధికారి జి. సంతోష్, సహాయ కార్యదర్శులుగా ఉమాశంకర్, పెట్టు రమేష్, సంయుక్త కార్యదర్శిగా సందీప్, జర్నలిస్టు సంఘం సభ్యులు ఫయాక్, అశోక్, రాజు, నగేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

'మహాలక్ష్మి' పథకాన్ని సవరించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణాన్ని హేతుబద్ధంగా సవరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) నారాయణ ఖేడ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో వెంకటేష్‌కు శనివారం వినతి పత్రం అందజశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజ కవర్గ అధ్యక్షులు అలిగే జీవన్ మాట్లాడుతూ.. డిసెంబర్ 9న తెలంగాణ ప్రభు త్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిందని.. అయి తే ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయన్నారు. అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించి.. అన్ని వర్గాలకు మేలు చేకూర్చే పథకంగా సరిచేయాలన్నారు. ఇందుకు ప్రభుత్వం స్పందించకపోతే న్యాయపరమైన ఉద్యమాన్ని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, ప్రవీణ్, అశోక్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడిని నివారించండి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

నీటి ఎద్దడిని నివారించి.. ప్రజల దాహార్తిని తీర్చాలని కాంగ్రెస్ సీనియర్ నేత శివ సాయి జెట్లింగ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొల్లారంలోని అన్ని కాలనీల్లో ఇప్పటికే నీటి సమస్య ఉందని.. రానున్న వేసవిలో ఇది మరింత తీవ్రతరం అవుతుందని భయాందోళన వ్యక్తం చేశారు. పాలకవర్గం, అధికారులు వెంటనే స్పందించి.. నీటి ఎద్దడిని నివారించాలని, మిషన్ భగీరథ పనుల్లో వేగం పెంచాలని కోరారు.

రంగనాథ ఆలయంలో మంత్రి దామోదర పూజలు



నవతెలంగాణ-జోగిపేట

ముక్కోటి ఏకాదశి సందర్భంగా అందోల్‌లోని భూనీల సమేత రంగనాథ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం సందర్శించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనం చేశారు. పూలమాలలు, శాలువాలతో ఆలయ కమిటీ నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయాల్సిన వసతులపై ఆలయ కమిటీ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు, తహసీల్దార్ ఆంటోనీ, మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్ డి.శంకర్, రేఖా ప్రవీణ్, హరికృష్ణ గౌడ్, నాగరాజు, చందర్, దుర్గేష్, రేగోడ్ జడ్పీటీసీ యాదగిరి, మాజీ కౌన్సిలర్లు ఆర్.ప్రదీప్‌గౌడ్, తోట్ల మమతా రామకృష్ణ, శరత్ బాబు, మాజీ జడ్పిటిసి సునీత జగన్మోహన్ రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పల్లకి మోసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-సంగారెడ్డి

వైకుంఠ ఏకాదశి సందర్భంగా సంగారెడ్డిలోని వైకుంఠపురం ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమ ంలో వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ దంప తులు పాల్గొని.. పల్లకి మోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్ దంపతులు , ప్రధాన అర్చకులు వరదాచార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేయండి



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్రంలో వర్షాలు బాగా కురిసి.. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రతీ ఒక్కరు ప్రార్థన చేయాలని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ గిరిధర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. నిరుపేద క్రైస్తవ సహోదరులకు ప్రభుత్వపరంగా బట్టలు పంపిణీ చేసి విందును ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అన్ని వర్గాల వారిని గౌరవించడం సాంప్రదాయంగా వస్తుందని.. ఈ సాంప్రదాయాన్ని నూతన ప్రభుత్వం కూడా కొనసాగించడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రపంచ శాంతి కోసం జీసస్ క్రీస్తు చేసిన త్యాగాన్ని ఎవరు కూడా మరువలేరని.. ఆయన చూపిన శాంతి బాటలో అందరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో వెంకటరెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రాములు, జెడ్పీటీసీలు నాగిశెట్టి రాథోడ్, నరేష్ కిషన్, మాణిక్యమ్మ అనంత నవీన్ కుమార్, సురేష్, మోహన్, మంజుల, మల్లికా ర్జున్, నాగిరెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, బాబి, రాములు నేత, క్రిషన్ సహోదరులు వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రవీణ్ జన్మదిన వేడుకలు

- వార్డు ఏరియాలో రక్తదాన శిబిరం
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర్



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ పదవ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ భర్త పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం రంగనాథ స్వామి దేవాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. జన్మదినం సందర్భంగా స్థానిక వార్డు ఏరియాలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 29 మంది నుంచి రక్తాన్ని సేకరించారు. రక్తాన్ని ఇచ్చిన వారికి జోగిపేట ఆర్డీవో పాండు, తహసీల్దార్ ఆంటోనీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్. సురేందర్ గౌడ్, ఆకుల చిట్టిబాబు, రంగ సురేష్, డి. శంకర్, హరికృష్ణ గౌడ్, నాగరాజు, దుర్గేష్, చందర్, మాజీ ఎంపిటిసి డి. వెంకటేశం, మాజీ కౌన్సిలర్లు ప్రదీప్ గౌడ్, రామకృష్ణ, శరత్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, నాయకులు మధు, రాజశేఖర్, రాజు, సతీష్, శివ, సందీప్ గౌడ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ..

ప్రతిపక్ష ఎంపీల సస్పెన్షన్ దుర్మార్గం : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడ మేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.జయరాజు ఆరోపించారు. ప్రతిపక్షాల నోరు నొక్కేస్తున్న బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపుని చ్చారు. నారాయణఖేడ్‌లో శనివారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న దన్నారు. పార్లమెంట్లో పొగబాంబులు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని.. వారు హాల్‌లోకి రావడా నికి ఎంట్రీ పాసులు ఇచ్చిన ఎంపీని సస్పెండ్ చేయాలని ప్రతిపక్ష పార్టీలైన (ఇండియా కూటమి) డిమాండ్ చేస్తే.. ఆ డిమాండ్ చేసిన పార్లమెంటు ఎంపీలను సస్పెండ్ చేయడ దుర్మార్గమన్నారు. పొగబాంబుకు అవకాశం కల్పించిన ఎంపీని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ నియంత పాలనకు చరమగీతం పాడాలన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి సామాన్యులపై పెను భారాన్ని మోపుతున్నదన్నారు. సర్కుల ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రభు త్వాన్ని ప్రశ్నిస్తుంటే మోడీ ప్రభుత్వం నియంతలాగా వ్యవ హరిస్తున్నదని దుయ్యబట్టారు. దేశంలో ప్రజాస్వామ్యం కనుమరుగైపోయిందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకో వాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నారాయణఖేడ్ ఏరియా కమిటీ నాయకులు చిరంజీవి, రమేష్, అరుణ్, ప్రశాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జీవిత చరిత్ర కళారూపక ప్రదర్శనలు జయప్రదం చేయండి



నవతెలంగాణ-సంగారెడ్డి

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, మహనీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర, లక్ష్యాలు, ఆశయాల పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయ కళాకాడమీ వారితో చేపట్టనున్న కళారూపక ప్రదర్శనలను జయప్రదం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కేవీపీఎస్ ఆఫీస్‌లో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో రేపటి(సోమవారం) నుంచి ఈనెల 28వ వరకు అంబేద్కర్ జీవిత చరిత్రపై కళారూపక ప్రదర్శనలు ఉంటాయన్నారు. రేపు జోగిపేట ఆర్య వైశ్య కళ్యాణ మండపం, ఎల్లుండి(26న) నారాయణఖేడ్ కన్వెన్షన్ హాల్ డబుల్ బెడ్ రూమ్ దగ్గర, 27న జహీరాబాద్ షెట్కార్ ఫంక్షన్ హాల్, 28న సంగారెడ్డి అంబేద్కర్ భవన్‌లో ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభమై 10 గంటల వరకు కళాకారుల ప్రదర్శనలు కొనసాగుతాయన్నారు. ఈ ప్రదర్శనలను అంబేద్కర్ వాదులు, యువకులు, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, ప్రజలందరూ కుల మతాలకతీతంగా వచ్చి తిలకించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) తరపున విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ ఉపాధ్యక్షులు శివకుమార్ సుభాష్ సహాయ కార్యదర్శి ప్రవీణ్ జిల్లా కమిటీ సభ్యులుదాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్



నవతెలంగాణ-మునిపల్లి

మండల పరిధిలోని తాటిపల్లి గ్రామంలో ధర్మపురి ప్రవీణ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వాలీ బాల్ టోర్నమెంట్ శనివారంతో ముగిసింది. అందులో పిల్లోడి గ్రామ టీం, తాటిపల్లిలో దామోదర రాజనర్సింహ టీంలు పోటీ పడగా.. దామోదర రాజనర్సింహ టీం ఫైనల్‌లో విజయం సాధించింది. దాంతో ఆ జట్టుకు రూ. 30వేలు, రన్నర్‌గా పిల్లోడి గ్రామ జట్టుకు రూ. 15వేలను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రాంరెడ్డి, గ్రామ సర్పంచ్ అంజిరెడ్డి, గ్రామ పెద్దలు వెంకట లక్ష్మారెడ్డి, పాండు, అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం.. మధుర స్నేహ గీతం



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 'హోమ్ కమింగ్' పేరిట శనివారం వార్షిక పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పూర్వ విద్యార్థులు తిరిగి కలుసుకోవడానికి, వారి మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుని, వారి విజయాలను ప్రశంసించి, ప్రోత్సహించడానికి, అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి దీనిని ఏర్పాటు చేశారు.ఆయా విభాగాల వారీగా విద్యార్థుల సమ్మేళనంతో ఆరంభమైన ఈ కార్యక్ర మం, ముఖాముఖి చర్చలు, పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం, విశ్వ విద్యాలయంలో జరిగిన అభివృద్ధిని పరిశీలించడంతో పాటు పసందైన విందును ఆస్వాదించే వరకు కొనసాగింది. ఆ తరువాత విశ్వవిద్యాలయ స్థాయిలో శివాజీ ఆడటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా పాల్గొన్నారు. ఎన్నో పనులలో నిమగ్నమైన వారు తమ నిలువైన సమయాన్ని తన తోటి సహచరులతో పాటు ప్రస్తుత విద్యార్థులతో గడపడం పట్ల గీతం హై దరాబాద్ అదనపు ఉపకులపతి స్వాగత ప్రసంగంలో హర్షం వెలిబుచ్చారు. ఎంతో శ్రమకోర్చి వచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులకు గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ కృ తజ్ఞతలు తెలియజేశారు. వారం తా విశ్వవిద్యాలయంతో మరింత మమేకం కావాల్సిన ఆశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. వివిధ కార్యక్రమాల ద్వారా తను మద్దతును కొనసాగిస్తున్న పూర్వ విద్యార్థులకు గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ ధన్యవాదాలు తెలిపారు.కార్నివాల్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఎక్స్ వంటి ఆహ్లాదకరమైన, సాంకేతిక కార్యకలాపాలలో విద్యార్థులు పాల్గొని, తమ అధ్యాపకులతో పలు అంశాలను ముచ్చటించారు. ఇక చివరిగా నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు వారి ఉత్సాహాన్ని రెట్టిం పు చేయడమే గాక మరపురాని అనుభూతులను మిగిల్చా యి. హోమ్ కమింగ్-2023)ను నిర్వహించినందుకు, తమ పూర్వ విద్యార్థులతో మళ్లీ అనుసంధానం కావడం, ఈ ప్రాంగణంలో వారు గడిపిన సమయాన్ని జ్ఞాపకం చేసుకోవడం చూసి తాము మధురానుభూతికి లోనయినట్టు పూర్వ విద్యార్థుల వ్యవహారాల డిప్యూటీ డైరెక్టర్ నవీన్ సినపాత్రుని చెప్పారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులు తిరిగి తాము చదివిన విద్యాసంస్థను సందర్శించడానికి, ప్రస్తుత విద్యా ర్థు లతో బంధాన్ని ఏర్పరచు కోవడానికి వీలు కల్పించిందన్నారు.

పనిచేయడానికి ఇష్టం లేని అధికారులు వెళ్లిపోండి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గిరిధర్‌రెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ అభివృద్ధికి సహకరించడం లేదని.. అలాంటి అధికారులందరూ వచ్చే సమావేశం నాటికి ఈ మండలం నుంచి బదిలీ చేసుకొని వెళ్లిపోవాలని ఎంపీపీ గీత రెడ్డి హెచ్చరించారు. శనివారం స్థానిక ఎంపీపీ సమావేశం మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. తాను ఎన్నికైనప్పటి నుంచి ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని పార్టీల వారికి కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్టు తెలిపారు. కాగా తన సొంత గ్రామంలో కూడా విద్యుత్, ఆర్‌అండ్‌బి అధికారులు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. స్వయంగా ఎంపీపీ గ్రామంలోనే అభివృద్ధి జరగడంలో నిర్లక్ష్యం జరిగిందంటే.. మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిందని.. ఇకనుంచి అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఇరిగేషన్ శాఖ ఏఈ జానకిరామ్ తన విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాడని.. ఆయనపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఈకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. నాలుగున్నర ఏండ్లుగా మండలంలో ఏఏ గ్రామాల్లో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి.. ఎన్ని పెండింగ్లో ఉన్నాయో తక్షణమే లిస్టులు ఇవ్వాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిధుల్లేక పంచాయతీరాజ్ శాఖ నుంచి ఆర్‌అండ్‌బీ శాఖకు మార్చిన రోడ్ల వివరాలను ఇవ్వాలని సంబంధిత శాఖ అధికార ులను ఆదేశించారు. బైపాస్ రోడ్డు నుంచి అల్గోల్ వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారి.. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని.. ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే ఆ రోడ్డు సమస్యను పరిష్కరించాలన్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల గ్రామాల్లో త్రాగునీటి సరఫరా చేసే గొట్టపు బావులకు అధిక మొత్తంలో కరెంట్ బిల్లులు వస్తున్నాయని.. దాంతో దాని నిర్వహణ గ్రామ పంచాయతీలకు కష్టంగా మారు తున్నదని కొత్తూర్ బి సర్పంచ్ జగన్ మోహన్, చిరాకుపల్లి సర్పంచ్ నరసింహారెడ్డిలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి సమస్యలున్న గ్రామాల్లో విద్యుత్, రెవెన్యూ సర్పంచులు కలిసి సమి ష్టిగా పర్యటించి ఎక్కడికక్కడ సమస్యలను అక్కడే పరిష్కరి ంచుకోవాలన్నారు. రెవెన్యూ శాఖ అధికారుల కారణంగా భూముల రికార్డుల్లో తారుమారు జరిగిందని.. ఈ విషయమై విచారణ జరిపించాలని మల్చల్మ ఎంపీటీసీ నర్సింలు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జెడ్పీటీసీ నాగిశెట్టి రాథోడ్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాములు, ఎంపీడీవో సుమతి, ఎంపీఓ మహేష్ కుమార్, పంచాయత్ రాజ్‌కోటేశ్వరరావు, ఆర్‌అండ్‌బీ డిప్యూటీ నరసింహులు, ఏఈసంధ్య, ఏవోప్రవీణ పాల్గొన్నారు.

ప్రీ క్రిస్మస్ వేడుకలు..

సమావేశ అనంతరం ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీముఖిలు కేక్ కట్ చేసి ప్రీ క్రిస్మస్ వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సహోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ నాయకులు అనంత నవీన్ కుమార్, మల్లికార్జున్, హర్షవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్‌మనోహరాబాద్



మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో అయ్యప్ప గురుస్వామి కనిగిరి రవికుమార్ మరియు కన్నెస్వామి కనిగిరి నితీష్ కమల్ ఆర్యన్ శనివారం నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ భక్తి భావంతో మెలగాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతా పరెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, జగ్గా ప్రభాకర్ గురుస్వామి,తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, మనోహరాబాద్ వైస్ ఎంపీపీ విటల్ రెడ్డి నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్ పురం సత్యనారాయణ, బంటు శ్రీశైలం, సర్పంచులు మహిపాల్ రెడ్డి, నరసయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
ఆదివారం | 24 డిసెంబర్ 2023 | www.navatelangana.com

రెండోరోజు ప్రోమోతిన్ టెక్నికల్ ఈవెంట్స్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీ రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రోమోతిన్ 2k23 టెక్నికల్ ఈవెంట్స్ రెండోరోజైన శనివారం ఘనంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వంద మంది విద్యార్థులు వివిధ రకాల సాంకేతిక పరికరాలను తయారు చేసి ఈ ఈవెంట్స్ లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ప్రొఫెసర్లు ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రవీంద్రబాబు, రాజు ,కౌశిక్ కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ,కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబేతోపాటు 900మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో 'మెదక్' సత్తా

నవతెలంగాణ-మెదక్



రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీల్లో మెదక్ జిల్లా సత్తా చాటింది. టీం ఛాంపియన్ షిప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. శనివారం కామారెడ్డి జిల్లాలో 9వ స్టేట్ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్ - 20 బాల బాలికల 8, 6 కిలోమీటర్ల పందెం విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. టీం ఛాంపియన్ షిప్ లో రాష్ట్ర స్థాయిలో మెదక్ జిల్లాను ద్వితీయ స్థానంలో నిలిచి, ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అథ్లెటిక్స్ అసోసియేషన్ మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, మధుసూదనరావు అభినందించారు.

బక్కి వెంకన్నపై చేసిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలి



నవతెలంగాణ-నార్సింగి

దళిత బిడ్డ, ఎస్సీ కార్పరేషన్ చైర్మెన్ బక్కి వెంకన్నపై రాష్ట్ర గవర్నర్ తమిలిసైకు ఫిర్యాదు చేయడం రఘునందన్‌రావుకు దళితుల పట్ల ఉన్న భావాన్ని వ్యక్తం చేస్తోందని.. ఆ ఫిర్యాదును వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైలారం బాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాబు మాట్లాడుతూ.. దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు.. దుబ్బాక ప్రజలు అందించిన భారీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. తన ఓటమిని దళితబిడ్డ పై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఓటమికి గల కారణాలను ఆత్మ పరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. ఒక పక్క బీజేపీ దళితుల పక్షపాతి అని ప్రగల్భాలు పలుకుతూ, మరో పక్క దళిత బిడ్డ ఎదుగుదలను సహించలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తూ గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రఘునందన్‌రావు వెంటనే బేషరతుగా ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించు కోవాలన్నారు. లేని పక్షంలో దుబ్బాక నియోజకవర్గం వ్యాప్తంగా ఆయన పర్యటనలో దళితులు ఈ విషయమై అడ్డుకొని ప్రశ్నించడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఎండీ జమీర్, పట్టణ ప్రధాన కార్యదర్శి భూపతి, పట్టణ యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్, మండల ఎస్సీ నాయకుడు ప్రభాకర్, నాయకులు రాజశేఖర్, ఓం ప్రకాష్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-నర్సాపూర్



మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాంలో భాగంగా మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో శనివారం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పీఆర్ఏ కార్యక్రమంలో భాగంగా మ్యాప్ వేసి.. రైతుల వనరుల సమస్యల పరిష్కారం కొరకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్ ,ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ శోభ విజయ్ కుమార్ రైతులు, కె.వి.కె సైంటిస్టులు విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి , కంది

పోతిరెడ్డిపల్లి శివారులోని, అలాగే కంది గ్రామంలోని రాక్ చర్చ్‌లో క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకలకు వందలాదిగా జనం తరలి వచ్చారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలో పాస్టర్ ఎంఎస్ పాల్, కందిలో పలువురు పాస్టర్‌లు మాట్లాడుతూ.. క్రీస్తు ప్రేమను గూర్చి వివరించారు. చెడు అలవాట్లు, వ్యసనాలు, మద్యం సేవించడం, లోకాచారాలకు బానిసలవడం మూలాన మనిషి వ్యక్తిత్వాన్ని కోల్పోతాడన్నారు. వాటిన్నింటికి దూరంగా ఉండి శాంతితో ముందుకు సాగాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో చిన్నపిల్లల నృత్యాలు, క్రిస్మస్ ప్రత్యేక గీతాలాపన, కొత్త బట్టల సందడి, క్రిస్మస్ క్యారల్స్, కేక్ కటింగ్, క్యాండిల్ లైటింగ్ వంటి అనేక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డిలో పాస్టర్ రవి కుమార్, పాస్టర్ ఆర్కే, పాస్టర్ అరుణ్ కుమార్, కందిలో పాస్టర్ ఏసు పాల్ పాస్టర్ ,రవి కుమార్ పాస్టర్, ఆర్కే పాస్టర్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-నిజాంపేట



గ్రోస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జాయ్ ముర్రే మెదక్, పాస్టర్ సంజీవ్, పాస్టర్ అశోక్ ఆధ్వర్యంలో నిజాంపేట్ రామాయంపేట పాస్టర్స్ అందరికీ క్రిస్మస్ బహుమతిగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయి ముర్రే మాట్లాడుతూ.. క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రోస్ స్వచ్ఛంద సంస్థకు సదరు పాస్టర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఏసురత్నం, నిజాంపేట పంగ కాంతి రాజు, ఇతర గ్రామాల గ్రామాల పాస్టర్లరు తదితరులు పాల్గొన్నారు

ఎఐఎఫ్‌డీఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా కుమార్

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం(ఎఐఎఫ్‌డీఎస్) ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్‌గా తెంకటి కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ఎఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పల్లె మురళి, గడ్డం నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో విద్యారంగ సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తానన్నారు. అదే విదంగా విద్యా వ్యతిరేక విధానాలను ఎండగడుతానన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-జిన్నారం

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక కోదండ రామాలయంలో శనివారం ఆలయ కమిటీ చైర్మన్ బురెడ్డిగారి భోజిరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ భోజిరెడ్డితో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, పంచాయతీ సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్‌రెడ్డి, అయ్యప్ప స్వామి భక్త బృందం, స్థానిక నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు, యువకులు మహిళలు విద్యార్థులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుని కోదండ రామాలయంలో సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుండి ఉత్తర ద్వారా దర్శనం అవకాశాన్ని కల్పించడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప స్వామి భక్త మండలి బృందం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలను విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ చైర్మెన్ బురెడ్డిగారి భోజిరెడ్డి బృందం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

బిలాల్‌పూర్‌లో 26 వరకు మల్లికార్జున స్వామి జాతర

నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని బిలాల్‌పూర్ గ్రామంలో శనివారం నుంచి ఈనెల 26వ తేదీ వరకు మల్లికార్జున స్వామ (సట్టి) జాతరోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం శ్రీ మైసమ్మ శ్రీ ఊరడమ్మ, గ్రామ దేవతలకు బోనాలు, అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కాగా 24న మల్లికార్జునస్వామి కళ్యాణం, అగ్నిగుండం ప్రవేశం, స్వామి వారికి అభిషేకం, గొలుసు తీయుట, కుంకుమార్చన, గొల్ల బీర్ల వారిచే శ్రీ మల్లికార్జున స్వామి వారి జీవిత చరిత్ర, ఒగ్గు కథ, 25న స్వామి వారి రథోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయని పెద్దగొల్ల రక్షణ్‌యాదవ్, బిదంపేట మల్లేశం, గ్రామస్తులు తెలిపారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి కమల్ వర్ధన్ రావు

నవతెలంగాణ-కొల్చారం



ఆరోగ్యమే మహాభాగ్యం అని.. ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి కమల్ వర్ధన్‌రావు అన్నారు. శనివారం మండల పరిదిలోని రంగంపేట, సంగాయిపేట గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు బండి సుజాత రమేష్, మానస శ్రీనివాస్ రెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. అంతకుముందు ఆయనకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కమల్ వర్ధన్‌రావు మాట్లాడుతూ.. మారిన ఆహారపు అలవాట్ల కారణంగా ఆరోగ్య సమస్యల తో ప్రజలు సతమతం అవుతున్నారన్నారు. ఆరోగ్య సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తు న్నట్లు తెలిపారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణ అభియాన్ కార్యక్రమం కింద గర్బిణీలు బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నదన్నారు. ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వస్తారని అత్యవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ఏరియా ఆస్పత్రిలలో గుండెకు సంబంధించిన పరీక్షలు చేయడానికి ఈసీజి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వికసిత్ భారత్ యాత్ర ఈనెల 16 ప్రారంభమైనదని వచ్చే నెల 24 జనవరి 2024 వరకు కొనసాగుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాలన్నదే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ఈనెల 28 నుండి గ్రామ సభలద్వారా రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. ఈకార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాజేశం, డిఎం హెచ్ఓ డాక్టర్ చందు నాయక్, వ్యవసాయ శాఖ ఏడిఏ పుణ్యవతి, తహసిల్దార్ గఫ్ఫార్, ఎంపీడీవో గణేష్ రెడ్డి, మం డల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఐకెపి డిపిఎమ్ జాన్ కెనడి, ఏపిఎం సుశీల్వ, ఏపీఓ మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుకగా గళమెత్తుతాం

- మెడికల్ కాలేజీను ప్రారంభించాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



ప్రజా తీర్పును శిరసావహిస్తున్నామని, పదవిలో లేకపోయినా ప్రజల పక్షాన సమస్యల పై ప్రజా గొంతుకగా గళమెత్తుతామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... మెదక్ నియోజకవర్గానికి తమ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను యథావిధిగా కొనసాగించాలని కోరారు. ప్రధానంగా పేద ప్రజల ఆరోగ్యం కోసం మెదక్ కు మంజూరైన మెడికల్ కాలేజీ తరగతులను వచ్చే ఏడాది నుంచి జూన్ నుంచి ప్రారంభించే విధంగా చూడాలన్నారు. మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడమనేది జిల్లా అభివృద్ధికి వచ్చిన మంచి అవకా శమని, పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించే పరిస్థితి ఉంటుందన్నారు. 2024 జూన్ లో మెడికల్ కళాశాల తరగతులను ప్రారంభించాలంటే, ఇప్పటి వరకు సెంట్రల్ టీమ్ వచ్చి రివ్యూ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వాటా కింద ఇప్పటికే మెడికల్ కాలేజీ కోసం రూ. 180 కోట్లు మంజూరు చేయడం జరిగిం దన్నారు. అన్ని మున్సిపాలకు తమ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కొనసాగించాలని తెలియజేశారు. అదే విధంగా ప్రయాణికుల ఇబ్బంది దృశ్య ఆర్టీసి బస్సుల సంఖ్యను పెంచాలని తెలిపారు. ప్రజలు అభివృద్ధి చేస్తారనే నమ్మకంతో ఓట్లేసి గెలిపించారని, అభివృద్ధిని పట్టించుకోకుండా కక్ష్యసాధింపు చర్యల పై దృష్టి సారించడం సరికాదని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి విషయంలో డిమాండ్ చేయడం లేదని కేవలం రిమైండ్ మాత్రమే చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల పక్షాన నిలిచి సమస్యల పై ప్రశ్నించే సమయం వచ్చినప్పుడు తప్పకుండా డిమాండ్ చేసి మాట్లాడుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, హవేలిఘనపూర్ జడ్పిటిసి సుజాత శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, కిషోర్, హవేలి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింగారెడ్డి, బొద్దుల కృష్ణ, జయరాంరెడ్డి, కిష్టయ్య, మెహన్, గట్టేష్, సాప సాయిలు, నవీన్, పోచయ్య, ముకుందం బాలరాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పదేండ్లలో అభివృద్ది చేసిందేమీ లేదు

- నియోజకవర్గ ప్రజలను 'పద్మాదేవేందర్‌రెడ్డి' నమ్మించి మోసం చేశారు
- కాంగ్రెస్ నేతలు సురేందర్ గౌడ్, జీవన్ రావ్

నవతెలంగాణ-మెదక్



గత పదేండ్లు అధికారంలో ఉన్న పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీ నేత సురేందర్ గౌడ్, న్యాయవాది జీవన్‌రావు ఆరోపించారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత పదేండ్లు మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా అధికారంలో ఉండి అవినీతి అక్రమ పాలన అందించి ప్రజానీకాన్ని మోసం చేసిన పద్మాదేవేందర్ రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గూర్చి మాట్లాడడం విడ్డూరకరంగా ఉందన్నారు. నిధులు రద్దు చేసి నియామకాలను అడ్డుకుంటున్నారనే వార్తలు అవాస్తమని ఖండించారు. మెడికల్ కళాశాల తరగతులను 2024లో ప్రారంభించాలని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మెడికల్ కళాశాల విషయాన్ని కేవలం ఓట్ల కోసం మాత్రమే వాడుకున్నారన్నారు.మెడికల్ కళాశాల కోసం భూ సేకరణ పనులు చేయలేదని, టెండర్ వేయలే దన్నారు. ఎలాంటి ప్రాసెస్ లేకుండా ఫౌండేషన్ స్టోన్ వేశారని, నిధులు లేకుండా మెడి కల్ కలశాల ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఈ విషయమై కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. మెదక్‌లో ఉన్న 18 ప్రభుత్వ కార్యాల యాలను సిద్దిపేటకు తరలించారని, రింగ్ రోడ్డును ఎన్నికల అస్త్రంగా వాడుకున్నా మౌనంగా కూర్చు న్నారని మండ పడ్డారు. ఘణపురం ఆనకట్ట ఎత్తు ఎక్కడ ఎత్తుపెంచారో చూపించాలని డిమాండ్ చేశారు. బినామీల కాంట్రాక్టర్ లుగా ఉన్న టెండర్లను రీకాల్ చేస్తామని స్పష్టం చేశారు. కోనాపురం సొసైటలో చేసిన స్కాంపై, ఏడుపాయల దేవస్థానంలో జరిగిన అక్రమాల్లో దేవేందర్ రెడ్డి వాటా ఉందని ఆరోపించారు. మరో 20 ఏళ్లు రోహిత్ మెదక్ ప్రజ లకు సేవలు అందిం చబోతున్నట్లు ధీమా వ్యక్తంచేశారు. అనంతరం మాజీ ప్రధాని పీవీ నర సింహారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శేఖర్, మాజీ కౌన్సిలర్లు అనిల్, శేఖర్, రవి, నాయకులు బొజ్జ పవన్, హఫీజ్ మోల్సాబ్, మోహన్ గౌడ్, క్రిష్ణ, మున్నా నాగరాజు, రాంచందర్, నాగరాజు, మన్సూర్, పద్మ మనోజ్, సంతోష్, అహ్మద్, భూపతి, ఇస్మాయిల్, కరీం, సంజు తదితరులు పాల్గొన్నారు.

టెండర్ల ద్వారా ఏడుపాయలకు రూ.2.16 కోట్ల ఆదాయం

నవతెలంగాణ-పాపన్నపేట



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి ఓపెన్ టెండర్ల ద్వారా రూ.2కోట్ల 16లక్షల ఆదాయం సమకూరినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్, పాలక మండలి చైర్మన్ బాలా గౌడ్, ఇఓ మోహన్‌రెడ్డిలు వెల్లడించారు. ఆలయ ఈఓ కార్యాలయంలో ఏడాది పాటు కొబ్బరికాయలు, ఓడి బియ్యం, పూజ సామాగ్రి విక్రయాలు, ప్రోగు చేసుకోనే హక్కుల కోసం శనివారం వేలంపాట నిర్వహించారు. అందులో కొబ్బరికాయలు విక్రయించుకొనే హక్కు కోసం వేలంపాట నిర్వహించగా వివిధ ప్రాంతాలకు చెందిన 8 మంది పాటా దారులు పాల్గొనగా.. మెదక్ పట్టణానికి చెందిన ధర్మకర్ లింగాజి రూ. కోటి 11లక్షలతో కైవసం చేసుకున్నాడు. దేవస్థానం వద్ద ఓడిబియ్యం ప్రోగుచేసుకునే హక్కును నాగ్సన్‌పల్లికి చెందిన నర్సింలుగౌడ్ రూ.86లక్షల 50వేలకు దక్కించుకున్నాడు. నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన తిరుపతి రూ.18లక్షల 50వేలతో పూజ సామాగ్రి విక్రయాలు నిర్వహించే హక్కు పొందాడు. ఓడి బియ్యం ప్రోగు చేసుకొనే హక్కు ద్వారా గతేడాది కంటే రూ.15లక్షల అదనపు ఆదాయం సమకూరగా.. కొబ్బరి కాయలు విక్రయాల్లో రూ.20 లక్షల మేర ఆదాయం తగ్గింది. పూజ సామాగ్రి విక్రయాల్లో రూ.18.50లక్షల ఆదాయం తక్కువగా వచ్చింది. కాగా గత రెండు పర్యాయాలు వేలం పాటల నిర్వహణ వల్ల వివిధ విక్రయాలు, ప్రోగుచెసుకునే హక్కుల కోసం వేలం పాట ద్వారా రూ.2కోట్ల 36లక్షల 50వేల ఆదాయం ఏడుపాయల ఆలయ దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, పాలక మండలి సభ్యులు వెంకటేశం, మనోహర్, మోహన్ రావు, శ్రీనివాస్ రావు, పెంటయ్య, సాయిలు, కిషన్, యాదయ్య, బాగా రెడ్డి, చక్రపాణి, నాగ భూషణం, వివిధ ప్రాంతాల టెండర్ దారులు, ఆలయ సిబ్బంది మధుసూధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్ శర్మ ప్రతాప్ రెడ్డి, యాదగిరి, నర్సింలు, నరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులో గల జల హనుమాన్ ఆలయ వద్ద జిల్లా రైతు రక్షణ సమితి ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్కపల్లి మైసయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు పత్రాల యాదగౌడ్, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు బాంధవుడైన మాజీ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అంతే కాకుండా పలువురు ఆదర్శ రైతులను శాలువాలు కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మైసయ్య యాదవ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని చరణ్ సింగ్ రైతుల సంక్షేమం కోసం శ్రమించాడన్నారు. రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినాన్ని అప్పటి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం రైతు దినోత్సవంగా పరిగణించిందని.. అప్పటినుంచి డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రసాద్, గోపాలమిత్ర, రామకృష్ణ, రైతులు మురళి శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, సుధాకర్ చారి, నాగేష్, గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్, మనోహరాబాద్



వ్యాధులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు పాటిస్తే మంచిదని జిఎంఆర్ పోచంపల్లి ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ అన్నారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు సీఎంఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో తూప్రాన్ పురపాలక పరిధిలో గల తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వెంకటరమణ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. రోగాలు వచ్చిన తరువాత ఆసుపత్రుల చుట్టూ తిరిగి డబ్బులు వృథా చేసుకోవడం కంటే.. ముందుగానే రోగాలు రాకుండా జాగ్రత్తలు పాటిస్తే మంచిదన్నారు. పాఠశాల హెడ్‌మాస్టర్ మురళి మాట్లాడుతూ.. జీఎంఆర్ సంస్థ మరియు సీఎంఆర్ హాస్పిటల్ వారు సామాజిక బాధ్యతలో భాగంగా ఈమ పాఠశాల విద్యార్థులకు నిపుణులైన వైద్య బృందంతో పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసి, వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలియజేశారన్నారు. సీఎంఆర్ హాస్పిటల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు సీఎంఆర్ హాస్పిటల్ అనుసంధానంతో ప్రతినెలా ఉచిత వైద్య శిబిరలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ శ్రీనివాస్, జీఎంఆర్ సిబ్బంది సతీష్‌కుమార్ పట్నాయక్, పాఠశాల, హాస్పిటల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచే దత్త జయంతి ఉత్సవాలు

- 26న దత్త జయంతి
- హాజరుకానున్న కాశీ జగద్గురు

నవతెలంగాణ-ఝరాసంగం



ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో ఈనెల 26న దత్త జయంతి వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దత్త జయంతి సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతి 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, డాక్టర్.సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో నేటి నుంచి ఈనెల 26 వరకు.. 21 యజ్ఞ గుండములతో దత్త యజ్ఞా లు, లోక కళ్యాణార్థం చండీ హెూమం 3 రోజులపాటు నిర్వహించను న్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు తెలిపారు. యజ్ఞాల కోసం ప్రత్యేకంగా యాగజాలను ఏర్పాటు చేశామ న్నారు. ఉత్సవా ల్లో పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా 2 తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, నుంచి భక్తులు భారీగా తరలిరానున్నారు. భక్తుల సౌక ర్యార్థం పందిళ్లు, తాగు నీరు, భోజన వసతి, భక్తులకు దర్శనం కోసం క్యూలెన్లు ఏర్పాట్లు చేశారు. దత్తాత్రే య మందిరం, జ్యోతిర్లింగాల మండపం, అత్రి అన సూయ, గో మందిరం, రేణుకా మాత మందిరాలకు విద్యుత్ దీపాల తో సుందరంగా అలంకరించారు. భక్తుల కోసం ఝరాసంగం మండల వైద్యాధికారి రమ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు, ఉత్సవా లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయనునట్లు సమాచారం.

ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి శోభ







నవతెలంగాణ- వెల్దుర్తి

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆల యాలు శనివారం భక్తులతో కిక్కిరిశాయి. ఉత్తరాద్వార దర్శనానికి జనం తండోపతండాలుగా వచ్చి దర్శించుకున్నారు.

వెల్దుర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర దేవాల యాన్ని ఉత్తర ద్వారం గుండా కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి ప్రవేశించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. హస్తా ల్‌పూర్ గ్రామ శివారులో స్వయంభుగా వెలసిన లక్ష్మీ నరసిం హ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమం అభిషే కాలు చేశారు. నెల్లూరు గ్రామంలో పద్మనాభ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు సత్యనారాయణ వ్రతాలు నిర్వ హించారు. మాసాయిపేట మండలం షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మహేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, నాయకులు మల్లేశం, పోతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట : మండల కేంద్రంలోని గడికోటలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు కొనసాగాయి. అర్చకులు విశ్వనాథ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు మహాగణపతి పూజతో ప్రారంభమై పుణ్యాహవచనం, వెంకటేశ్వర స్వామికి పంచా మృత అభిషేకం, వైకుంఠ ద్వార దర్శనం, శ్రీ సుదర్శన మహా యాగం అనంతరం కలియుగ దైవమైన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీనివాసుని కళ్యాణానికి గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కలాణంలో చాలా మంది దంపతులు పాల్గొ న్నారు. గ్రామానికి చెందిన గజవాడ రాజేశ్వర్ గుప్త మధ్యా హ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఉత్తర ద్వార దర్శనం చేసు కుని అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నిజాంపేట : మండలపరిధిలోని చల్మేడ గ్రామంలో గల శ్రీ తిరుమల స్వామి ఆలయంలో శనివారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తు లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.ఉదయం 4 గంటల నుంచి స్నానాలు చేసి తిరుమల స్వామి ఆలయానికి దర్శనం నిమి త్తం తండోపతండాలుగా తరలివచ్చారు. ముక్కోటి ఏకాదశి నాడు దర్శ నం చేసుకుంటే సకల శుభాలు కలుగునని భక్తుల నమ్మకం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
ఆదివారం | 24 డిసెంబర్ 2023 | www.navatelangana.com

దళితులపై రఘునందన్‌రావుకు చిన్నచూపు



నవతెలంగాణ-సిద్దిపేట

గ్రామ సర్పంచ్ నుండి రాష్ట్రస్థాయికి ఓ దళితుడు ఎదగడం ఓర్వలేకే దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు బక్కి వెంకటయ్యపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిషన్ డిస్టిక్ మెంబర్ భీమసేన ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి బక్కి వెంకటయ్య చేసిన సేవలను గుర్తించే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశం కల్పించారని గుర్తు చేశారు. బీజేపి నుంచి గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన రఘునందన్ రావుకు మొదటి నుంచి దళితులంటే చిన్నచూపే ఉందన్నారు. రఘునందన్‌రావు గవర్నర్ వద్ద ఆరోపించినట్టుగా బక్కి వెంకటయ్య ఏ సభలోకానీ, వేదికపై కానీ టీఆర్ఎస్ పార్టీకిగాని, ప్రభాకర్ రెడ్డికి కానీ ఓటు వేయాలనే ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దళిత, మైనార్టీ సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు జెల్లే రాములు, కలిముద్దిన్, గుట్టి సత్యనారాయణ, మెట్ పల్లి నరసింహ, చంద్ర కాంత్, కొదాడి శ్రీనివాస్, దార స్వామి, కత్తి రాజేందర్, జక్కుల రాజు, కొమ్మేటి రాజు, ఆస బాబు పాల్గొన్నారు.

సుడా చైర్మన్ పదవి బొమ్మల యాదగిరికి ఇవ్వాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సుడా చైర్మన్ పదవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరికి ఇవ్వాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు జంజీరపు ఎల్లేష్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపల్ ఏర్పడి 60 సంవత్సరాలు దాడినా ఇప్పటివరకు ఒక దళితునికి అవకాశం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుడా ఏర్పడిన తర్వాత కూడా అవకాశం రాలేదన్నారు. మొదటిసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున 20 సంవత్సరాల నుండి పార్టీకి సేవ చేస్తున్న బొమ్మల యాదగిరికి సుడా చైర్మన్ పదవి ఇచ్చి దళితుల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ నిరూపించుకోవాలని కోరారు. మాల మహా నాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంజీరపు మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అల్లిబిల్లి నరసింగ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల విజయ్, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పాకనాటి రాజు, పట్టణ అధ్యక్షుడు ముక్క బాబు, యూత్ అధ్యక్షుడు బొమ్మల అజయ్, అర్బన్ మండల అధ్యక్షుడు దండు రాకేష్, బెజ్జంకి మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బుర్కా సందీప్, వంశీ, నర్సింలు పాల్గొన్నారు.

వాణిజ్య పంటలతో సిరులు

నవతెలంగాణ-గజ్వేల్

రైతులకు వాణిజ్య పంటలు సిరులు కురిపిస్తున్నాయి. పత్తి, మొక్కజొన్న, వరి పంటల సాగులతో నష్ట లాభాలు ఎట్లున్నా వాణిజ్య పంటలపై రైతులు మొగ్గు చూపుతున్నారు. జిల్లాలో సుమారు 30 వేల మంది రైతులు 15 వేల ఎకరాల్లో వివిధ కూరగాయలు పండిస్తున్నారు, పాలకూర, పచ్చ కూర, తోటకూర, కరివేపాకు, కొత్తిమీర, బీరా కాకర , వంకాయ, సోలా మిరప బీన్స్, దొండా ,బెండకాయలు క్యారెట్ తదితర కూరగాయల పంటలపై దృష్టి పెట్టి రైతులు సాగు చేస్తూ అధిక లాభాలు గిట్టుబాటు ధర పొందుతున్నారు. ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా పలు వురు రైతులు ఆరుతడి పంటలపై ఆసక్తి చూపుతున్నారు. గతంలో నీటి ఎద్దడి కారణంగా ఆరు తడి పంటలను ఎంచుకున్నారు. ఇప్పుడు నీటి లభ్యత పుష్కలంగా ఉంది. అయినా వాణిజ్య పంటలు సాగు చేసుకుని లాభాలు పొందాలన్న ఉద్దేశంతో జిల్లాలో చాలా మంది అన్నదాతలు తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసు కుంటున్నారు. ముఖ్యంగా కూరగాయలు, తీపి మొక్కజొన్న, ఉల్లిగడ్డ, పూల తోటల పెంపకంపై శ్రద్ధ చూపుతున్నారు. మొక్కల (నారు) విక్రయ కేంద్రాలు అందుబాటులోకి రావటంతో రైతులకు శ్రమ తగ్గిపో యింది.





కూరగాయలు, మొక్కజొన్న కంకుల విక్రయం

గజ్వేల్లో పందిరి విధానంలో బీర తోట పండిస్తూ సాగు చేస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు ఎగుమతి చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ పరిసరా లకు నిత్యం తాజా కూరగాయలు పంపించటంతో జిల్లా ముందంజలో ఉంటోంది. ములుగు, వర్గల్, తూప్రాన్, మనోహరాబాద్, కొండపాక, సిద్దిపేట, దుబ్బాక తదితర మండలాల్లో కూరగాయల సాగు చేస్తున్నారు. గజ్వేల్ మండలం బంగ్లవెంకటాపూర్, కోమటి బండ, అహ్మదీపూర్, శేరుపల్లి, దిలాల్పూర్, ధర్మారె డ్డిపల్లి గిరిపల్లి, వర్గల్ మండలం పాతూరు, పాము లపర్తి, గౌరారం, చౌదర్పల్లి, మర్కుక్ మండలం ఎర్రవల్లి, గణేశ్పల్లి, చిన్నకోదూరు. తొగుట, మీరు తక్కువ నీటితో కూరగాయలు పండి స్తున్న రైతులకు లాభాలు చేతికంద డంతో చాలా మంది ఈ తోవలోనే సాగుతున్నారు. ప్రభుత్వం కొందరికి పందిళ్లు, డ్రిప్ పరికరాలు అందజేసి ప్రోత్సహిస్తుండగా, మరికొం దరు రైతులు అందుబాటులో ఉన్న వనరులతో నీటి కుంటల సహాయంతో కూరగాయాలు పండి స్తున్నారు. మిరుదొడ్డి, తొగుట, చిన్నకోదూరు, గౌరవరం తదితర ప్రాంతాల్లో ప్రస్తుతం ఆరుప చ్చని పంటలతో చేన్న కళకళలాడుతున్నాయి. ప్రభుత్వం మరింతగా ప్రోత్సహిస్తే ఉత్సాహంగా ముందుకు సాగుతామని రైతులు తెలిపారు. కూరగాయలు పండించే రైతులు వాటిని విక్రయించుకొని లాభం పొందేందుకు వీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మార్కెట్లు కు తరలిస్తున్నారు. గజ్వేల్లోని సమీకృత మార్కెట్లో, ప్రజ్ఞాపూర్ వద్ద రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన రైతు మార్కెట్లో నిత్యం వందలాది మంది రైతులు కూరగా యలు అమ్ముకుని లాభాలు పొందుతు న్నారు. వంటిమామిడిలో ఉన్న మార్కెట్ యార్డు వద్ద కూడా రైతులకు సౌకర్యాలు కల్పిం చారు. హైదరాబాద్ కు చెందిన పలు ప్రైవేటు సంస్థలు వాటి దుకాణాల్లో అమ్మేందుకు రైతుల వద్ద క్వింటాళ్ల కొద్ది కూరగాయలు కొనుగోలు చేస్తు న్నారు. వాటిని సంస్థలకు తరలించుకుంటున్నారు. దీనివల్ల రైతులకు మార్కెట్ సదుపాయం కలుగు తోంది. ఆరుతడితో లాభాలు పొందుతున్నారు.. రైతులు ఆరుతడి పంటలు వేసుకుని లాభాలు పొందాలని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా అనుకూలిస్తుంది. సుమారు 15 వేల ఎకరాలలో. వివిధ కూరగాయాలు పండిస్తున్నారు. పాలకూర, పచ్చకూర, తోట కూర, చుక్కకూర, కరివేపాకు, కొత్తిమీరతో పాటు, బీర, కాకర, వంగ, సొర, మిరప, బీన్స్, దొండ, బెండకాయలు, క్యారెట్, క్యాబేజీ తదితర కూరగా యలు పండిస్తున్నారు. నిత్యం హైదరాబాద్కు 8 టన్నులకు పైగా కూరగాయలు రవాణా చేస్తున్నారు. ఏది ఏమైనా రైతులకు వాణిజ్య పంటల డిమాండ్ కొంత లాభం చేకూరుస్తుంది.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన చిన్న బోయిని శ్రీనివాస్(38) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ బీసీ మర్కుక్ మండల సెల్ అధ్యక్షులు, జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో చిన్న బోయిని మల్లేష్, చిన్నబోయిని కృష్ణ, చెక్కల రమేష్, మహేష్ తదితరులున్నారు.

అంగన్వాడీ విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందజేత



నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంగన్‌వాడీలను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతుందని పాములపర్తి సర్పంచ్ పాములపర్తి తిర్మల్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో అంగన్వాడీలో చదువుకునే విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు నాగరాజు, సుధాకర్, అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లు విద్యార్థులు తదితరులున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ జగదేవ్ పూర్

జగదేవ్‌పూర్ మండలంలోని అలిరాజపేట గ్రామంలో శనివారం అనారోగ్యంతో మృతి చెందిన రాచమల్ల లచ్చమ్మ (80) కుటుంబ సభ్యులను మండల రజక సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి మండల రజక సంఘం తరపున రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. అనంతరం గజ్వేల్ నియోజకవర్గ రజక అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేశ్ మాట్లాడుతూ సమాజంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుంచి జగదేవ్ పూర్ మండలంలో రజక సమాజికవర్గంలోని బాదిత కుటుంబాలను ఆదుకోవడంలో మండల రజక సంఘం నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. దీనిని స్పూర్తిగా తీసుకొని ఆయా సమాజికవర్గాలకు చెందిన నాయకులు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జగదేవ్ పూర్ మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ యాదగిరి కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య అలిరాజపేట గ్రామ రాచమల్ల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు సభ్యులు రాచమల్ల ఆంజనేయులు యాదగిరి నర్సింలు కనకయ్య బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎంపీటీసీ ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బింగి చంద్రం కుటుంబాన్ని శనివారం ఎంపీటీసీ ఎలికట్టె శివ శంకర్‌గౌడ్ పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో భగవద్గీత పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

గీత జయంతిని పురస్కరించుకుని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారంనాడు కృష్ణాలయంలో భగవద్గీత పుస్తకాలను భక్తులకు ఉచితంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, సామాజిక సమరసత అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రామచంద్ర, ఉప్పల వెంకటేశం, దూబకుంట మైత్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, అంతునూరి శివకుమార్, తుమ్మ మల్లేశం, దొంతుల దశరథం, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి మహోత్సవం





నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా సిద్దిపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, పారుపల్లి వీధిలో గల పాత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర ప్రజలకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి హరీశ్‌రావును ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, కౌన్సిలర్లు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నగర్ హనుమాన్ దేవాలయంలో తూర్పు ద్వారం ప్రారంభం

స్థానిక గణేష్ నగర్ శ్రీ ప్రసన్నంజనేయ స్వామి ఆలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన తూర్పు ద్వారాన్ని హరీశ్‌రావు ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు హరీశ్ రావును సన్మానించారు. ఆలయ అభివృద్ధి పనులు, షెడ్ నిర్మాణ పనుల పై సంతృప్తి వ్యక్తం చేసారు. మిగులు పనులు పూర్తి చేసి కొద్దీ రోజుల్లోనే ప్రారంభం చేసుకుందామని చెప్పారు.

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులోని కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వైకుంఠ ద్వార దర్శన మహోత్సవానికి హాజరైన హరీష్‌రావుకు మంగువారి ధార్మిక సంస్థ చైర్మన్ మంగు రాధకిషన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీకల్యాణ వేంకటేశ్వర క్షేత్రంలో శనివారం ముక్కోటి ఏకాదశి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మహోత్సవానికి అంకురార్పణ చేశారు. సతీసమేతులైన శ్రీ స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, లక్ష తులసి అర్చన, ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ, ఉత్తర ద్వార దర్శనం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రశేఖర శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి, మోక్షదా ఏకాదశి అని కూడా అంటారని పేర్కొన్నారు . అత్యంత పవిత్రమైన ఈ రోజు స్వామివారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకుంటే సర్వ సంపదలు, మోక్షప్రాప్తి లభిస్తుందని స్పష్టం చేశారు. వైష్ణవ ఆలయాల్లో ఈ పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండగా, విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పారాయణం చేస్తే విశేష ఫలితం లభిస్తుందని తెలిపారు. తెల్లవారుజామున శ్రీ మహా విష్ణువును ముక్కోటి దేవతలు వైకుంఠానికి చేరుకొని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడాన్ని ముక్కోటి ఏకాదశిగా పేరు వచ్చినట్లు చెప్పారు . అదే సమయంలో విష్ణు క్షేత్రాల్లో భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకోవడం ఆ న వా ం ుు తీ గా వస్తుండగా , వర్గల్ క్షేత్రాన్ని తీర్చిదిద్దడంతో పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు వివరించారు. కాగా మొదటగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా వాసు గ్రూప్స్ చైర్మన్ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో రూ 3 లక్షల 50 వేల విలువ చేసి వెండి తోడుగులను ఆలయ నిర్వాహకులకు అందజేశారు.











నవతెలంగాణ-సిద్దిపేట

ముక్కోటి ఏకాదశి పండుగను పురస్కరించుకుని సిద్దిపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దశావతారాలలో దర్శనమిచ్చారు. కలియుగ వేంకటేశ్వర స్వామికిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఉత్తర ద్వారా దర్శనం సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఉండడంతో క్యూ లైన్ ద్వారా భక్తులు ఉదయము నుండి సాయంత్రం వరకు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. ఎమ్మెల్యే హరీశ్ రావుతో పాటు, పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అదేవిధంగా పాత వెంకటేశ్వర దేవాలయంలో, సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని రామాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ రజిత వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ పట్టణ ప్రజలందరికీ ముక్కోటి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవ తెలంగాణ -గజ్వేల్

ముక్కోటి ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి భక్తులు ఆలయానికి బారులు తీరారు. వెంకటేశ్వర ఆలయం వద్ద భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిల్ శిరీష రాజు, ఆలయ కమిటీ చైర్మన్ బుక్క రమేష్, పూజారులు శ్రీమన్నారాయణ తదితరులు సమక్షంలో ముక్కోటి ఏకాదశి కార్యక్రమం విజయవంతమైంది.

నవతెలంగాణ-చేర్యాల

ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం చేర్యాల పట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో భగవంతుడి దర్శించుకున్నారు. ఉదయం నాలుగు గంటల నుండి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులు బారులు తీరారు. దర్శనం కావడానికి సుమారు రెండు గంటలపై చిలుకు సమయం పట్టింది. ఉదయం నాలుగు గంటల నుండి 12 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం ను సుమారు 4000 మంది దర్శనం చేసుకున్నారని ప్రధాన అర్చకులు శేషాచార్యులు తెలిపారు. పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని అర్చక సమాఖ్య వికాస తరంగిణి చలువ పందిళ్ళు భారీకేట్లతో భక్తులకు దర్శన సదుపాయాలను కల్పించారు.

అలాగే మండలంలోని నాగపురి వేణుగోపాల స్వామి దేవాలయంలో ఎంపీపీ కరుణాకర్ దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ రాములు దంపతులు, సర్పంచ్ బండమీది సంతోషి కర్ణాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హెూటల్ కార్మికులకు దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ కేంద్రంలోని నాగరాజు హెూటల్‌లో పనిచేస్తున్న 11 మంది కార్మికులకు క్రిస్టమస్ పండుగతో పాటు సంఘ సేవకుడు అందె విజయ్ కుమార్ కుమారుని పుట్టినరోజు సందర్భంగా శనివారం అందె విజయ్‌కుమార్ దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కల్లు గీత పారిశ్రామిక సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షుడు అంబాల బుచ్చిరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు భరోసా కల్పించాలి

నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గొప్ప విషయమేనని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొలిమి మల్లేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రవాణా రంగంలో సుమారు 15 లక్షల మంది ఆటో డ్రైవర్లు, యజమానులు ఆటోలపై ఆధారపడి జీవిస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే కొత్తకు పలువురి సన్మానం



నవ తెలంగాణ -దుబ్బాక

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి పలువురు అధికారులు, అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు శనివారం సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల తహశీల్దార్లు నల్ల వెంకట్ రెడ్డి, జింక జయంత్, విద్యుత్తు ఏడీఈ రాంబాబు, ఆర్ అండ్ బీ డీఈ వెంకటేశం పలువురు ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ విమలారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డికి మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ హార్డ్ వర్కర్ పండు ఎమ్మెల్యేకు పళ్ళ బుట్టను అందజేసి శాలువాతో సత్కరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆర్.అండ్.బీ డీఈ వెంకటేశంతో కలిసి పరిశీలించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని దర్వాజలను పాత వాటిని తొలగించి కొత్త వాటిని బిగించాలని, నీటి కుళాయిలు కరెంటు సరఫరా సౌకర్యాన్ని మెరుగుపరచాలని మొత్తం రంగులు వేసి కొత్తగా అలంకరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్,వైస్ చైర్మన్ కాల్వ నరేష్, కౌన్సిలర్ ఆస యాదగిరి,దుబ్బాక బాలకృష్ణ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు పల్లె రామస్వామి గౌడ్, గన్నె భూమిరెడ్డి,కొత్త కిషన్ రెడ్డి,నందాల శ్రీకాంత్,మూర్తి శ్రీనివాసరెడ్డి,దొమ్మాట భూపాల్,చందు రెడ్డి,జగన్ గౌడ్, పలువురున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 24 డిసెంబర్ 2023 | www.navatelangana.com

పేదలకు సేవ చేయడంతో సంతృప్తి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

పేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, ఎస్సీ ఎస్టీ కమిటీ చైర్మన్ బక్కి వెంకటయ్య , జడ్పిటిసి లక్ష్మి లింగం పిఎసిఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి ఎంపీపీ వైస్ చైర్మన్ రాజులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోట అంజిరెడ్డి నాయకులు వల్లాల సత్యనారాయణ నంట బాపు రెడ్డి , సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తుమ్మల బాలరాజు,సర్పంచులు రాములు శ్రీనివాస్, శంకర్ సత్యనారాయణ కవిత , ప్రతినిధులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.

విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం



నవతెలంగాణ-దుబ్బాక

పార్లమెంట్‌లో దుండగులు చేసిన దుశ్చర్యను ఎత్తి చూపిన కాంగ్రెస్ సహా ఇతర 141 మంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం అప్రజాస్వామికమని దుబ్బాక యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వినయ్ యాదవ్ అన్నారు. మోదీ సర్కార్ దుశ్చర్యను కాంగ్రెస్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శనివారం హైదరా బాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో వినయ్ పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ నిరంకుశ,నియంతృత్వ విధానాలను అనుసరిస్తుందని ,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు.మోదీ సర్కార్ ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ బద్ధ వ్యవస్థను అపహాస్యం చేస్తుందని మండిపడ్డారుకాంగ్రెస్ నాయకులు అలీ, నరేష్, రాజిరెడ్డి పలువురున్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం





నవతెలంగాణ-ములుగు

కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వైస్ చాన్స్‌లర్ డాక్టర్ బి.నీరజా ప్రభాకర్ అధ్యక్షోపన్యాసంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వర్సిటీ కార్యకలాపాలు, సాధించిన విజయాలను వివరించారు. డాక్టర్ ఎచ్ పి. సింగ్, మాజీ డిడిజి రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ ఢిల్లీ మరియు కాన్ఫెడరేషన్ ఆఫ్ హార్టికల్చర్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై క్లైమెట్ స్మార్ట్ హార్టికల్చర్, ఆటోమేషన్, యాంత్రీకరణ, సుస్థిర ఉద్యాన కోసం డిజిటలైజేషన్‌పై ఉపన్యాసం ఇచ్చారు. రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ డైరెక్టర్, మాజీ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె.మాథుర్ గౌరవ అతిథిగా హాజరైన ఆయిల్ పామ్ పెంపకందారులకు ప్రయోజనం చేకూర్చే విధానాలు, దాని అవకాశాలు, బలాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లపై వివరించారు. ఉత్సవాల్లో భాగంగా తెలంగాణలోని ఉద్యాన పంటల పద్ధతుల హ్యాండ్ బుక్ అయిన ఉద్యాన పంచాంగం తెలుగులో 'ఉద్యోగ దర్శిని'గా నామకరణం చేసి ఆవిష్కరించారు. ఈ-పార్టీ (ఈ-సొల్యూషన్స్ ఫర్ హార్టికల్చర్) అనే మొబైల్ యాప్ ను ఆవిష్కరించారు. ఇది ప్రధాన పంటలలో (మామిడి, అరటి, మిరప మరియు టమోటా) వినియోగదారు మరియు జనరేటర్ మధ్య ద్వైపాక్షిక సమాచార బదిలీని సులభతరం చేస్తుంది. 2012-13 సంవత్సరంలో (ఆర్ కె వి వై) కింద మంజూరైంది. అకడమిక్స్, రీసెర్చ్ అండ్ ఎక్స్టెన్షన్ యాక్టివిటీస్ వంటి వివిధ దీక్షను కవర్ చేసే ఒక చిన్న వీడియో అయిన యూనివర్శిటీ వీడియోను కూడా విడుదల చేయడం జరిగింది. వ్యవస్థాపక దినోత్సవం, జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఉద్యాన రంగంలో విశేష కృషి చేసిన అభ్యుదయ రైతు (కొత్తగూడెం) కు చెందిన శ్రీ సీతాలం రాముగాడు)ను విశ్వవిద్యాలయం సన్మానించింది. విశ్వవిద్యాలము 150 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ను సొంతంగా ఉత్పత్తి చేయడానికి ఈ రోజు డాక్టర్ హెచ్ పి. సింగ్, మాజీ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో వర్సిటీ అధికారులు, అధ్యాపకులు, జోనల్ అధిపతులు, స్టేషన్ హెడ్లు, అసోసియేట్ డీన్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రిస్మస్ ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

క్రిస్మస్ ఉత్సవాలు ప్రారంభంపారంభమయ్యాయి. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని శనివారం గజ్వేల్‌లోని క్రిస్టియన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులు హాజరయ్యారు. కార్యక్రమంలోఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఆర్డీవో బన్సీలాల్ , ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం బట్టల పంపిణీ చేశారు.

ఎమ్మెల్యేను క్రిస్మస్ వేడుకలకు ఆహ్వానించిన పాస్టర్



నవతెలంగాణ-తొగుట

ఎమ్మెల్యే క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొనాలని పాస్టర్ మస్కూరి సత్యం కోరారు. శనివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసి వెంకట్రావుపేట గ్రామంలోని బేతెస్థ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాతుకుల లీలా దేవి వెంకటేశం,మస్కూరి ఆంజనేయులు, యువ నాయకులు బండారు రమేష్ గౌడ్, మస్కూరి కన్నేష్, పరంజ్యోతి తదితరులు ఉన్నారు.

కరోనా మహమ్మారిని తరిమికొట్టాలి



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామంలో పెండిగులో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు గ్రామంలో కరోనా నిర్మూలణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం సర్పంచ్ నత్తి మల్లేష్‌ముదిరాజ్ అధ్యక్షతన కార్యదర్శి రాజు గ్రామపంచాయితీ పాలక వర్గ సమావేశాన్ని పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని తీర్మాణం చేశారు. గ్రామంలో నిర్మిస్తున్న మహిళా భవనాన్ని త్వరగా పూర్తి చేసి ప్రారంభించాలని, అలాగే తిరిగి కరోనా మహమ్మారి మల్లి వ్యాపిస్తున్న కారణంగా గ్రామంలో ప్రజలి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని గ్రామంలో తగిన జాగ్రత్తలను తీసుకునే విదంగా తగు చర్యలు తీసుకునే విదంగా పాలక వర్గం తీర్మాణం చేసినట్టు సర్పంచ్ నత్తి మల్లేష్‌ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రాజుయాదవ్‌తో పాటు పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

గీతా స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా స్కూల్లో శనివారం విద్యార్థులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు పుట్టుక మొదలు ఆద్యంతం అద్భుతంగా సాగిన క్రిస్మస్ వేడుకలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. గీతా స్కూల్ ప్రాంగణంలో జరిగిన వేడుకలలో క్రీస్తు జననం, పశువుల పాక, క్రిస్మస్ ట్రీలను అందంగా ముస్తాబు చేశారు. సాంటాక్లాజ్, మేరీ మాతా వేషధారణలో చిన్నారులు అలరించారు. పాటలు నృత్యాలతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు మాట్లాడుతూ లోకానికి శాంతి సందేశాన్ని అందించిన ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శ ప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ పి. ఉష, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్, కౌన్సిలర్, డైరెక్టర్ కొడిప్యాక నారాయణగుప్త, ప్రిన్సిపల్ వెంకటక్రిష్టారావ్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలను తెలిపారు.

పేదల సౌకర్యం కోసం అంగన్‌వాడీ ఏర్పాటు

- మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నిరుపేద ప్రజల పిల్లల సౌకర్యం కోసం నూతనంగా డబుల్ బెడ్‌ల వద్ద అంగన్‌వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారికి అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని డబుల్ బెడ్‌రూంల వద్ద అప్పటి ప్రభుత్వ హమీ ప్రకారం నూతనంగా అంగన్‌వాడి సెంటర్‌ను మంజూరు చేసింది కాగా చైర్మన్ దానిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదు వందల డబుల్ బెడ్‌రూంలను మంజేరు చేసి నిర్మించినట్టు తెలిపారు. కాగా మున్సిపల్ పరిధిలోని ఆరు గ్రామాల ప్రజలకు ఇండ్లు రావడంతో ఇక్కడే నివాసముంటున్నట్టు తెలిపారు. దాంతో గత మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్‌ను ఇక్కడి ప్రజలు తమకు ఇక్కడే అంగన్‌వాడి సెంటర్‌తో పాటు రేషన్ షాపును మంజూరు చేయాలని కోరినట్టు తెలిపారు. దాంతో మాజీ మంత్రి హరీష్‌రావ్ వెంటనే అంగన్‌వాడి సెంటర్‌తో పాటు రేషన్ షాపును మంజూరు చేసినట్టు తెలిపారు. కాగా ఎన్నికలు ఉండడంతో ఆలస్యమైందని తెలిపారు. ఎన్నికల అనంతరం ఈరోజు అంగన్‌వా ఎడి సెంటర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నట్టు తెలిపారు. అలాగే నూతన ప్రభుత్వం కూడా ఇక్కడి ప్రజల సౌకర్యాలను తీర్చేవిదంగా పనులను చేయాలని కోరారు. ఇప్పటికే తూప్రాన్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ఉందని దానికి అనుగుణంగా నూతన ప్రభుత్వం కూడా నిధులను మంజూరు చేస్తు మున్సిపల్ అభివృద్ధికి సహకరింఆచలని ఆయన కోరారు. డబుల్ బెడ్‌రూంల వద్ద ఏర్పాటు చేసిన అంగన్‌వాడి, రేషన్ షాపులను ఇక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రజల సౌకర్యాలను కల్పిండంలో పాలకులు ఎప్పుడు ముందుంటారని మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో హేమాభార్గవి, సూపర్ వైజర్ సునితతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగానికి పెద్దపీట వేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్



నవతెలంగాణ-నంగునూరు

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య రంగానికి పెద్దపీట వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెంబర్షిప్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజు కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యారంగం రెండు పడవల మీద కాలు వేసి నడుస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ఉచిత పథకాలతో పేరుతో అధిక టాక్సీలాను వసూలు వేసి పేదవారి కడుపు మీద కొడుతూ విద్యార్థులను చదువులకు దూరం చేసే పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొనడం జరిగింది అనీ తెలిపారు. రాజు, శిరీష, సౌమ్య శ్వేత, కనకరాజు ఉన్నారు.

అసత్య ప్రచారాలు సహించం



నవ తెలంగాణ-దుబ్బాక

డబల్ గేమ్ ఆడే లీడర్లు ఖబర్దార్.. ఇకనైనా తీరు మార్చుకోండి లేదంటే కఠిన చర్యలకు గురికాక తప్పదని, సోషల్ మీడియాలో తమపై అసత్య ప్రచారాలు చేస్తూ పిచ్చికూతలు కూస్తుంటే సహించబోమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. తమ పార్టీ అధికారంలో లేకున్నా దుబ్బాక అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతుందన్నారు. నియోజకవర్గం అభివృద్దే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎమ్మెల్యే సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పలు శాఖల మంత్రులను కలిసి దుబ్బాక పరిస్థితిని వివరించానన్నారు. అభివృద్ధికి సహకరిస్తామని చెప్పినట్లు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. దుబ్బాకకు డబుల్ రోడ్లు, డ్రైనేజీలు, కరెంటు సరఫరా, విద్యాసంస్థలు, ఆడిటోరియం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, వారాంతపు సంతలకు శాశ్వత స్థలాల ఏర్పాటు చేయిస్తామన్నారు. హబ్సిపూర్ నుంచి దుబ్బాకకు నాలుగు లైన్ల రోడ్డు, కూడవెల్లి వాగు పై నాలుగు చోట్ల నిర్మాణం, దుబ్బాక చుట్టూ రింగ్ రోడ్డు దుబ్బాక రెవిన్యూ డివిజన్ కోసం తన శక్తి వంచన లేకుండా పోరాడతానని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో నిర్మించిన మల్లన్న సాగర్ కాల్వలకు త్వరలోనే పిల్ల కాల్వలను నిర్మించి పంటలకు సాగునీరు అందించేలా బాధ్యత తీసుకుంటానన్నారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, పీఏసీఎస్ ఛైర్మెన్ శేర్ల కైలాష్, వైస్ చైర్మెన్ కాల్వ నరేష్, కౌన్సిలర్ ఆస యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మంద చంద్రసాగర్, ఎంపీటీసీ ఎల్.రాంరెడ్డి, బీఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి,కొత్త కిషన్ రెడ్డి,పల్లె రామస్వామి గౌడ్,నందాల శ్రీకాంత్,లొన్క లచ్చయ్య,దేవుని చంద్రయ్య,దొమ్మాట భూపాల్,హర్డ్ వర్కర్ పండు పాల్గొన్నారు.

గోలి సంతోష్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

రైతులు దేశానికి వెన్నుముఖ అని మాజీ కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ అన్నారు. శనివారం ప్రపంచ రైతు దినోత్సవం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఫార్టిలైజర్ షాప్ లో మాజీ కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ సిద్దిపేట జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో రైతులకు శాలువాతో సత్కరించి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ దేశానికి వెన్ను ముఖ రైతులు అని రైతులు లేనిదే మన జీవితం లేదని వారికి ప్రతి ఒక్కరూ గౌరవించాలని జై జవాన్ జై కిసాన్ అని రైతులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తాన్నారు.

పలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు



నవతెలంగాణ కొండపాక

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఉత్తర ద్వారం ద్వారా వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. కొండపాక ఆనంద నిలయం ఆవరణలో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య ఉత్తర ద్వార దర్శనాన్ని ఉదయం ఐదు గంటలకు తెరిచారు. ట్రస్టు ప్రతినిధులు వెంకటేశం గట్టు రవీందర్ లు ప్రత్యేక పూజలు చేసి ద్వారా దర్శనాన్ని ప్రారంభించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకి లో తీసుకువచ్చి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని స్వామివారిని దర్శించుకున్నారు అలాగే ఆనంద నిలయం మావరణలో గల అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా కుకునూరు పల్లి రామాలయం, సిరసనగండ్ల గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు.

నవ తెలంగాణ మిరు దొడ్డి

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మిరుదొడ్డి మండలంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని మిడిదొడ్డి రామాలయం వెంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి ఘనంగా నిర్వహించారు దేవాలయంలో మండలంలోని మోతే గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉత్తర ద్వార దర్శనం గుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

ఘనంగా అయోధ్య పూజిత అక్షింతల శోభాయాత్ర



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో శనివారం అయోధ్య పూజిత అక్షింతలను స్థానిక సంతోషిమాత ఆలయం నుండి శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయం వరకు పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామ భజన సంకీర్తనలు ఆలపిస్తూ ఘనంగా శోభ యాత్ర నిర్వహించారు. అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తి కావడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ దైవ నామస్మరణ చేయాలని త్వరలో ప్రతి ఇంటికి అయోధ్య పూజిత అక్షింతలను ఇచ్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ ఆకుల నరేష్ బాబు తెలిపారు.

ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

- క్రిస్టమస్ వేడుకలలో మెడికేర్ రిచ్ డాక్టర్ల బృందం





నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

క్రిస్టమస్ వేడుకలను పురస్కరించుకొని ముందస్తుగా శనివారం సిద్దిపేటలోని మెడికేర్ రిచ్ హాస్పిటల్‌తో పాటు అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తూ సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మెడికే రిచ్ హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ రాజ్,రాజ్ నీష్, డాక్టర్ కిషోర్, డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ పరుశురాములు, తాజుద్దీన్, ఇమ్రాన్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిని సద్వినియోగించుకోవాలి

- ఎమ్మెల్యే హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పెద్ద ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియం చేసుకోవాలని, సిద్దిపేట ప్రజలకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో సిద్దిపేట నియోజ కవర్గం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను, 59 జీవో పట్టాలను హరీశ్‌రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సిద్దిపేట నియోజకవర్గం లో ఇప్పటి వరకు 11వేల మందికి కళ్యాణ లక్ష్మి ద్వారా 93కోట్ల ఆర్థిక చేయూత నీచ్చామని చెప్పారు.

సర్వ మతాలకు సముచిత గౌరవం

సిద్దిపేట సర్వ మతాలకు నెలవఅని ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలో గాడ్ విజన్ అసోసియేషన్, పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అసోసియేషన్‌తో కల్సి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్, పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

రిశీ ప్రభాకర్ విద్యా కేంద్రం ఆధ్వర్యంలో సిద్దిపేట వైశ్య సధనంలో నిర్వహించిన విశ్వ హృదయ సమ్మేళనం కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. యోగా చేయడంతో ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు.

చిన్నారిపై కుక్కల దాడి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలోని 10వ వార్డులో రేయాన్ష్ (5) ఇంటి వద్ద ఆడుతుండగా కుక్కలు దాడి చేసి గాయపరిచినట్లు చిన్నారి తల్లిదండ్రులు కావేరి మహేందర్ తెలిపారు. వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయించారు. మున్సిపల్ అధికారులు కుక్కల బెడదను నివారించాలని కోరారు.

రైతు అభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ రైతు దినోత్సవం శనివారం దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండ లం పిడ్చెడ్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తి పండించి దేశానికి ఆదర్శం కావాలని తెలిపారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మాట్లాడుతూ రైతు కుటుంబము నుండి వచ్చి భారత ప్రధాని పదవిని అలంకరించిన చరణసింగ్ జన్మదినమైన డిశంబరు 23ను జాతీయ వ్యవసాయదారుల దినోత్సవంగా జరుపుకుంటామని వారు చేపట్టిన ఉద్యమాల ఫలితం గానే జమీందా రీ చట్టం రద్దు అయిందన్నారు. ఉత్తమ రైతులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రియాంక సంస్థ కోఆర్డి నేటర్ భాస్కర్ శ్రీకాంత్ వినోద్ రెడ్డి కర్ణాకర్ స్వామి కుమార్ ఐదు గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రైతులు వ్యవసాయ రంగంలో క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించాలని, క్రిమిసంహారక మందులు లేకుండా పంటల దిగుబడి తీసేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ తోడేటి రమేష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో రైతు వేదిక వద్ద దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోడేటి రమేష్ మాట్లాడుతూ దేశ్ పాండే ఫౌండేషన్ ద్వారా అన్ని గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు కల్పిస్తున్నారని, అదే విధంగా క్రిమిసంహారక మందులు వాడడం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ రైతుకు కావలసిన వ్యవసాయ పనిముట్లు కూడా స్వచ్ఛందంగా ఇస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు, ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభోవపేతంగా నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ-బెజ్జంకి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఐ మామిడాల సురేందర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో గత కొద్దేండ్ల క్రితం నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ఇటీవల నూతనంగా నిర్మించిన నాగదేవత ఆలయంలో ఎస్ఐ సురేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక హెూమం చేపట్టి నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని వైభోవపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగ అన్నదానం చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హజరయ్యారు.

బాల్యం నుంచే మంచి గుణాలను అలవర్చుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

చిన్నప్పటినుంచి మంచి గుణాలను అలవర్చుకుంటే భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు వస్తాయని ఎంఈఓ పి శ్రీనివాసరెడ్డి అన్నారు. కుకునూరుపల్లిలోని వేద ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన ఆటపాట అలరించాయి. కార్యక్రమంలో పిఎస్ఆర్ సంస్థ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్, పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మిరుదొడ్డి మండలానికి వచ్చిన కొత్త ప్రభాకర్‌రెడ్డిని మండల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జర్నలిస్టుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు వీరేశం, మహేశ్, కర్ణకార్,రామచంద్రం, నరేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలోని నవభారత్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శనివారం క్రిస్మస్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు క్రీస్తు పూర్వంపై 20 రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపించేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగారవేని రవి , డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ దినేష్ కుమార్, ఇన్చార్జి జయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఆయా గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద ఆలయ పాలక వర్గ చైర్మన్ బండారి రాములు వేడుకల ఏర్పాట్లు చేయగా సర్పంచ్ ద్యావనపల్లి మంజుల దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయ అర్చకులు మధు సూధన చారి వేద మంత్రాలతో ముక్కోటి ఏకాదశి వేడుకల్లో ఉత్తరద్వార దర్శనాన్ని వైభవంగా ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ మంజుల దంపతులు ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్నారు.మండలంలోని అయా గ్రామాల భక్తుల దర్శనంతో ఆలయ ప్రాంగణం ముక్కోటీ ఏకాదశి వేడుకల శోభనం సంతరించుకుంది.

శ్రీచైతన్య పాఠశాలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక శ్రీ చైతన్య1, రంగధాంపల్లి బ్రాంచ్‌లలో ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారి విద్యార్థులు క్రిస్మస్ తాత, శాంటా క్లాజ్ వేషధారణలతో అలరించారు. పాఠశాల ప్రాంగణంలో ఏసుక్రీస్తు కోసం చక్కని గృహాన్ని తయారు చేసి విద్యుత్ కాంతులతో అలంకరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎజాజ్ అలీ, రాజశేఖర్, అకాడమిక్ డీన్ కర్ణాకర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ లు రాజన్న, బాబు,కవిత, లక్ష్మీ, హనుమాన్, మహాలక్ష్మి, అశోక్, సరిత పాల్గొన్నారు.

సైక్లింగ్ క్రీడా అంటే చాలా ఇష్టం

- రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడలకు జాతీయ స్థాయి క్రీడాకారులు

నవతెలంగాణ- సిద్దిపేట

సైక్లింగ్ క్రీడా అంటే తమకు ప్రాణమని, ఖర్చుతో కూడుకున్నప్పటికీ, ఆటపై ఇష్టంతో, ఆర్థిక భారంతో సైక్లింగ్ క్రీడలో రాణిస్తున్నామని పలువురు జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు తెలిపారు. పట్టణ శివారులోని రంగనాయక సాగర్ పై సిద్దిపేట సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ ఇంటర్ డిస్ట్రిక్ రోడ్ సైక్లింగ్ రైస్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీలు రెండు రోజులపాటు జరుగుతున్నాయి. శనివారం అండర్ 23, 18, 16, 14 విభాగాలలో బాల, బాలికలకు వేరువేరుగా టైం ట్రయల్ విభాగంలో పోటీలు జరిగాయి. కాగా ఆదివారం మాస్ ట్రయల్ విభాగంలో పోటీలు జరగనున్నాయి. సిద్దిపేట జిల్లా నుండి జాతీయస్థాయిలో సైక్లింగ్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులను నవతెలంగాణ పలకరింపు.

తొమ్మిదో తరగతి నుండి సైకిల్ తొక్కుతున్న



9వ తరగతి నుండి సైకిల్ తొక్కుతూ ఆరుసార్లు జాతీయ స్థాయిలో, 8 సార్లు రాష్ట్రస్థాయిలో పోటీలలో పాల్గొని, జాతి స్థాయిలో సిల్వర్, బ్రాంచ్ , రాష్ట్ర స్థాయిలో 8 మెడల్స్ సాధించినట్లు రామకృష్ణ తెలిపారు. రామకృష్ణ అక్కన్నపేట మండలంలోని గుబ్బడి గ్రామానికి చెందిన వాడు. రామకృష్ణ తల్లిదండ్రులు రజని- రవీందర్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అతను తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పుడు సీనియర్ సైకిల్ క్రీడాకారులను చూసి ప్రేరణ పొంది, 9,10, ఇంటర్ చదువుతున్నప్పుడు ఉస్మానియా ఆధ్వర్యంలోనీ సాట్స్ లో కోచ్ విజయభాస్కర్ దగ్గర శిక్షణ పొందాడు. ప్రస్తుతం కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలోని ఖేలో ఇండియా సెంటర్లో సైకిల్ శిక్షణ పొందుతున్నారు. రాష్ట్రస్థాయి ఎంపికలలో తాను రంగనాయక సాగర్ వద్ద జరుగుతున్న పోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

టీం ఇండియాకు ఆడాలని ఉంది



12 సార్లు నేషనల్, 16 సార్లు రాష్ట్రస్థాయి సైకిల్ క్రీడల్లో పాల్గొన్న తనకు టీమిండియా తరపున అంతర్జాతీయ స్థాయి సైక్లింగ్ క్రీడల్లో పాల్గొనాలని ఉందని మిట్టపల్లి దామోదర్ తెలిపారు. అక్కన్నపేట మండలం గుడాటిపల్లికి చెందిన లక్ష్మీ-బిక్షపతిల కుమారుడు దామోదర్. తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నప్పుడు పి ఈ టి వెంకట్ నరసయ్య ప్రోత్సాలంతో 2016 నుండి సైక్లింగ్ క్రీడల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, నేషనల్ స్థాయిలో 4 పథకాలను సాధించినట్లు తెలిపారు. ఓయూ సాట్స్ లో కోచ్ విజయభాస్కర్ వద్ద రెండు సంవత్సరాలు శిక్షణ పొంది, ప్రస్తుతం లవ్ లి ప్రొఫెషనల్ యూనివర్సిటీ పంజాబ్ లో చదువుతూ సైక్లింగ్ క్రీడలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. చదువుతోపాటు ప్రస్తుతం ప్రతిరోజు ఐదు గంటలు సైక్లింగ్ క్రీడపై శిక్షణ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి ఎంపికలలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.

బీజేపీని ఓడించడానికి ప్రజాస్వామ్యశక్తులను ఏకం చేస్తాం

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

రాబోయే ఎంపీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించడానికి ఇండియా కూటమి తో పాటు బిజెపి వ్యతిరేక శక్తులను ఏకం చేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన భూమిక పోషిస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం హుస్నాబాద్ సిపిఐ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల 5 రాష్ట్రాల జరిగిన ఎన్నికలలో సీపీఐ తో పొత్తు పెట్టుకున్న తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, మిగతా 4 రాష్ట్రాల్లో పొత్తు ఉంటే అక్కడ కూడా అధికారం వచ్చేమో అన్నారు.. రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించడానికి అన్ని వామపక్ష, ప్రజాస్వామిక పార్టీ లు, ప్రజాతంత్ర శక్తులు ఏకం అయ్యి బీజేపీని చిత్తుగా ఓడిస్తామని, ఆ పాత్ర సీపీఐగా తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో పోటీ చేయడానికి కార్యకర్తలను సన్నద్ధం చేస్తామని తెలిపారు..ఈ నెల 26 జరిగే సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేశ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,సీపీఐ నాయకులు గడిపే మల్లేష్,ఆధరి శ్రీనివాస్, కొయ్యడ సృజన్ కుమార్,అందే స్వామి, జేరిపోతుల జనార్ధన్ ,కొమ్ముల భాస్కర్, బత్తుల బాబు, యెడల వనేశ్, పద్మశంకర్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని ఆయా గ్రామాల్లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మండల కేంద్రంలోని సీఎస్సీ కేంద్రం వద్ద స్వాల్ పురుగుల మందుల కంపెనీ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహ బహుమతులను సేల్స్ మేనేజర్ గణేశ్ అందజేశారు. అనంతరం సీఎస్సీ నిర్వాహకులు మానాల తిరుమల దంపతులు పలువురు రైతులను శాలువ కప్పి సన్మానించారు. బేగంపేట గ్రామంలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పలువురు రైతులను సాల్వ్ కప్పి ఘనంగా సన్మానించారు.కాంగ్రెస్ నాయకులు దోనే వెంకటేశ్వర్ రావు,మెట్ట నాగారాజు,పోతిరెడ్డి మధు సూధన్ రెడ్డి,రైతులు ఉప్పులేటి బాబు,భాస్కర్ రెడ్డి,దేశ్ పాండే పౌండేషన్ కో ఆర్డీనేటర్ బోనగిరి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుగూళ్ల మార్కెట్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

- పట్టు రైతుల సహకార సంఘం అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

తిరుమలగిరి, జనగామ పట్టు గూళ్ల మార్కెట్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పట్టు రైతుల సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దోళ్ల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం పట్టు పరిశ్రమ శాఖ జాయింట్ డైరెక్టర్ లత ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పట్టు గూళ్లను మార్కెట్ కు తీసుకెళ్తే మార్కెట్ అధికారులు రీలర్లకు లాభం జరిగేలా తూకంలో మోసం చేస్తున్నారని తెలిపారు. దీనికి తోడు సకాలంలో డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. తప్పుడు బిల్లులతో ఇన్సెంటివ్ బకాయిలు కాజేసే ప్రయత్నం చేస్తున్నారని జాయింట్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇన్సెంటివ్ బకాయిలు తిరుమలగిరి మార్కెట్ అధికారి ఖాతాలో జమ చేసేలా చొరవ తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరి, మీడియా ఇంచార్జ్ సంతోష్ కుమార్, సుగందర్ రెడ్డి ఉన్నారు.

ఖబర్దార్ రఘునందన్

- దళితులను అవమానిస్తే దుబ్బాకలో తిరగనివ్వం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘున ందన్ రావుకు ఎస్సీ,ఎస్టీ లంటే కంటగింపుగా ఉందని, దళితులంటే తనకెంతో ప్రేమ ఉందని చెప్పుకుం టున్న రఘునందన్ వాస్తవంగా దళిత వ్యతిరేకి అని, ఓర్వలేకే రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని దళిత ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు. ఖబర్దార్ రఘునం దన్‌రావు దళితుల జోలికొస్తే దుబ్బాక లో తిరగనివ్వబోమని హెచ్చరి ంచారు. శనివారం దుబ్బాక పురపాలి క కేంద్రంలోని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో కౌన్సిలర్లు ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, బీఆర్ఎస్ అక్బర్ పేట భూంపల్లి మండలాధ్యక్షుడు జీడిపల్లి రవి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుకు దళితులంటే గిట్టదన్నారు. ఇకనైనా రఘునం దన్‌రావు తన తీరు మార్చుకోవాలని లేదంటే దుబ్బాకలో తిరగబోనివ్వ మని హెచ్చరించారు. దళిత సంఘా ల నాయకులు కరికె శ్రీనివా స్, ర్యాకం శ్రీరాములు, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మంద చంద్ర సాగర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, బీఆర్ఎస్ మున్సిపల్ యూత్ అధ్యక్షుడు దొమ్మాట భూపా ల్, చరణ్ తేజ్, మహేష్, రాజశేఖర్, పలువురున్నారు.

బోరుమోటార్ల దొంగల అరెస్ట్



నవతెలంగాణ-తొగుట

బోర్లు మోటర్ల దొంగలను రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ లింగం తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు చందాపూర్ 'టి' జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించామన్నారు. నరిశెట్టి ప్రశాంత్, బొడ్డు రమేష్ మోటార్ సైకిల్‌పై బోరు మోటారు తీసుకొని అమ్ముకుందామని గజ్వేల్ వైపు వెళ్తుండగా పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా బోరు మోటార్లు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుండి మూడు బోరు మోటార్లు, ఒక వేయింగ్ మిషన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. బొడ్డు రమేష్, నరిశెట్టి ప్రశాంత్‌ను విచారించగా నీల వెంకటేష్ పేరు చెప్పారని తెలిపారు. ఈ ముగ్గురు జప్తిలింగా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వారన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

పాములపర్తిలో క్రికెట్ పోటీలు



నవతెలంగాణ-మర్కుక్

గ్రామీణ క్రీడకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, పాములపర్తి సర్పంచ్ పాములపర్తి తిర్మల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పాములపర్తిలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. మర్కుక్ మండల స్పోర్ట్స్ క్లబ్ "తరపున అధ్యక్షులు కృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆశోక్,క్ తదితరులున్నారు.

పంచాయతీ సిబ్బందికి సీఎం చిత్రపటం అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శనివారం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత, సర్పంచ్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, ఐలయ్య, రఫిక్, మహేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి స్వగ్రామంలో ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు స్వంత ఖర్చులతో నిర్మించిన చెన్నకేశవ స్వామి ఆలయంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు తన్నీరు గౌతం రావు ఉత్తర ముఖద్వారం ద్వార అర్చకులతో ముక్కోటీ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.

ఘనంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు



నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం మండ లంలోని అన్ని గ్రామాలలో ప్రజలు వేకువ జామున మేల్కొని వైష్ణవ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని అన్ని గ్రామాలలో సర్పంచ్ లు,ఎంపీటీసీ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా వెంకట్రావు పేట గ్రామంలో వేణు గోపాల స్వామి దేవాలయం,వెంకటేశ్వరా లయంలో ఉత్తర ద్వార దర్శనం ద్వారా నుండి వెళ్లి భక్తులు స్వామి వారిని దర్శించు కున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,ఎంపీటీసీ,వివిధ పార్టీ ల నాయకులు, గ్రామాల ప్రజలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

ప్రభావం చూపని తహసీల్దార్ హెచ్చరికలు

యథేచ్ఛగా కొనసాగిన ఇసుక అక్రమ రవాణా

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్, తోటపల్లి, దేవక్కపల్లి గ్రామ శివారుల్లో మోయతుమ్మెద వాగు విస్తరించి ఉంది. కొన్నేండ్లుగా మోయతుమ్మెద వాగు ఇసుక అక్రమ రవాణదారుల చేతిలో దోపిడీకి గురవుతోంది. అధికారుల అనుమతుల్లేకుండా వాగులోని ఇసుకను గాగీల్లపూర్ గ్రామంలోని అక్రమ రవాణదారులు ఇష్టారాజ్యాంగా తోడుకుంటూ తరలిస్తున్నారు. శుక్రవారం ఆర్ఐ సుహాసిని వాగు ప్రాంతాన్ని సందర్శించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను తహసీల్‌కు తరలించారు. పట్టుబడిన వాహనాలకు జరిమానా విధించారు. ఎలాంటి అనుమతుల్లేకుండా వాగులోకి వాహనాలు ప్రవేశించవద్దని తహసీల్దార్ శ్యామ్ హెచ్చరించారు. తహసీల్దార్ హెచ్చరికలు బేఖాతర్ చేసి శనివారం యథావిధిగా అక్రమంగా ఇసుకను యథేచ్ఛగా తరలించారు. తహసీల్దార్ హెచ్చరికలు సైతం ప్రభావం చూపలేదని గాగీల్లపూర్ గ్రామంలోని పలువురు రైతులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు.యయ్యద్ ఖలీల్ స్థానిక సర్పంచ్ స్వప్న జనార్దన్ రెడ్డి, చల్ల స్వామి పాల్గొన్నారు.

యువతకు చదువుతో పాటు క్రీడలు అవసరం



నవతెలంగాణ-రాయపోల్

యువకులకు చదువుతోపాటు ఆరోగ్యానికి శరీర ధృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని రాంసాగర్ సర్పంచ్ కొండారి సంధ్యారాణి గణేష్ అన్నారు. రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో యువతకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఆటల ద్వారా యువతకు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజిరెడ్డి,వార్డు సభ్యులు కొండారి రమేష్, దుర్గయ్య, టిపి సంతోష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు,గ్రామ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



నవ తెలంగాణ దౌల్తాబాద్

మండల పరిధిలోని శేరిపల్లి బంగారం ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీ) జోడు నవీన్ కుమార్ తండ్రి జోడు లక్ష్మీనారాయణ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం బీఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, మండల సర్పంచ్ల గౌరవ అధ్యక్షులు ధార సత్యనారాయణ, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తుమ్మ స్టీవెన్ రెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన నాయకులు నర్ర రాజేందర్, సయ్యద్ ఖలీల్ స్థానిక సర్పంచ్ స్వప్న జనార్దన్ రెడ్డి, చల్ల స్వామి పాల్గొన్నారు.